


# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త


## ఐడియా ప్రెజెంటేషన్ఈవెంట్‌లో మిట్స్ విద్యార్థుల ప్రతిభ

మదనపల్లె, మార్చి 17 ప్రభాతవార్త :

మిట్స్ ఇంజనీరింగ్ కలాశాలో బిటెక్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు విజయవాడలోని కెఎల్ యూనివర్శిటిలో జరిగిన అవిస్కార్ స్టూడెంట్స్ ఇన్నోవేషన్ కాంపిటేషన్ ఫర్ స్టార్ట్ ఆప్‌లో ఇడియా ప్రెజెంటేషన్‌లో ఈవెంట్‌లో ప్రతిభ కనపరిచి జాతీయ స్థాయిలో విజేతలుగా నిలిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు.




# నేటి నుంచి పదో తరగతి పరీక్షలు

### - జిల్లా వ్యాప్తంగా 153 పరీక్షా కేంద్రాలు
### - పరీక్షా కేంద్రాల వద్ద నో ఫోన్‌గా ప్రకటన
### - పరీక్ష పత్రాలు క్యూఆర్ కోడ్‌తో ముద్రణ

కడప ఎడ్యుకేషన్, మార్చి 17, ప్రభాతవార్త: నేటి నుంచి పదో తరగతి పరీక్షలు కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య జరగనున్నాయి. ఈనెల 18 నుంచి 30 వరకు జరిగే పరీక్షలకు విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు విద్యాశాఖాధికారులు పూర్తి చేశారు. జిల్లా వ్యాప్తంగా 153 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. జిల్లాలో 581 పాఠశాలల నుంచి 27859 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నారు. 153 పరీక్ష కేంద్రాలకు చీఫ్ సూపరింటెండెంట్లు మరియు డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లను ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాలకు 1320 మంది ఇన్విజిలేటర్లను 153 సిట్టింగ్ స్క్వాడ్‌లను నియమించారు. అన్ని పరీక్షా కేంద్రాలను నో ఫోన్ జోన్‌గా ప్రకటించి తగు చర్యలు చేపట్టారు. అన్ని పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ విధించారు. ప్రతి పరీక్షా కేంద్రాన్ని మండల విద్యాశాఖాధికారి తనిఖీ చేసి ఫర్నీచర్, వెంటిలేషన్, ఫ్యాన్స్, లైట్స్ మరియు టాయిలెట్స్ సౌకర్యాలుండేలా చూసి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. 7 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, టాస్క్‌ఫోర్స్‌లను ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రానికి ఎవరూ కూడా ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకెళ్లకూడదు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పోలీసు బందోబస్తు మరియు మెడికల్ సిబ్బందిని ఏర్పాటు చేశారు. సమస్యాత్మక సెంటర్ల వద్ద అదనపు సిట్టింగ్ స్క్వాడ్‌లను మరియు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. గతంలో జరిగిన కొన్ని పొరపాట్లు పెట్టుకొని ప్రతి ప్రశ్నాపత్రానికి క్యూ ఆర్ కోడ్‌తో ముద్రించారు. ఏ పరీక్షా కేంద్రం నుంచి బయటకు వచ్చినా ఖచ్చితంగా గుర్తించవచ్చు పరీక్ష నిర్వాహకులందరికీ ఐడీ కార్డ్సు విద్యార్థులు పరీక్షకు ఉదయం 9.30 గంటలకు పరీక్షా కేంద్రాలలో ఉండేలా చూసుకోవాలి.

## ముస్లిం సంక్షేమానికి జగన్ ప్రభుత్వం పెద్దపీట

- ఆత్మీయత సహృద్భావ పరస్పర ధోరణికి విశాల ఆలోచనల దృక్పథానికి నిదర్శనం ఇఫ్తార్
- ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



రాయచోటి గ్రామీణ, మార్చి 17, ప్రభాతవార్త: ముస్లిం సంక్షేమానికి జగన్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అన్నారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఆదివారం రాయచోటి పట్టణంలోని మండీల వద్ద మండీ యజమాని సయ్యద్ యహియా బాషా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులోనూ, నజీరియా మసీదు వద్ద ఏర్పాటు చేసిన గంజి పంపిణీలోనూ ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ముస్లింలు మత పెద్దలు, సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ఇఫ్తార్ పుణ్యకార్యమన్నారు. ముస్లిం మైనార్టీల సంక్షేమానికి జగన్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాషా, వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహ్మద్‌ఖాన్, ఆసీఫ్, అలీఖాన్, షబ్బీర్, సాదక్ అలీ, రియాజ్, ఎస్‌పీఎస్ రిజ్వాన్, రౌనక్, పట్టణ అధ్యక్షుడు రియాజుర్ రెహమాన్, పట్టణ జేసీఎస్ కన్వీనర్ నవరంగ్ నిస్సార్, ఇర్ఫాన్, గౌస్‌ఖాన్, మండీ మహబూబ్, బీసీ సెల్ విజయ భాస్కర్, గాజుల అష్రఫ్, మాజీ కౌన్సిలర్ ఆనందరెడ్డి, కోఆప్షన్ హాజరత్ ఖాదర్‌వలీ, ఫైరోజ్ తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి

# పటిష్టంగా అమలు చేయాలి - కలెక్టర్



రాయచోటి, మార్చి 17, ప్రభాత వార్త :

జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పటిష్టంగా అమలు చేస్తామని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనాకు వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా శనివారం సాయంత్రం నుంచి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిన నేపథ్యంలో పటిష్టంగా అమలు పరచడంలో భాగంగా జిల్లా ఎన్నికల అధికారులు తీసుకుంటున్న చర్యలపై ఆదివారం రాష్ట్ర సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. రాయచోటి కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ హాజరై జిల్లాలో సార్వత్రిక ఎన్నికల సన్నద్ధత ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. అనంతరం రిటర్నింగ్ అధికారులు, ఎన్నికల అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ 24 గంటల్లో ప్రభుత్వ కార్యాలయాలు, బహిరంగ స్థలాల్లోను, 48 గంటల్లో ప్రయివేటు వ్యక్తుల స్థలాల్లోను అనుమతి లేకుండా ఉన్న రాజకీయ ప్రకటనలను తొలగించాల్సి ఉందన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, క్షేత్ర స్థాయిలో విస్తృతంగా పర్యటిస్తూ ఈ నియమ నిబంధనలను పటిష్టంగా అమలు పరుచేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సి-విజిల్‌లో అందే ఫిర్యాదులపై 100 నిమిషాలలోపు ఎన్నికల సంఘం నుండి అందే ఫిర్యాదులనై అదే రోజున చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గోడలపై నినాదాలు రాయడం, పోస్టర్లు అతికించకూడదన్నారు. బస్టాండు, రైల్వేస్టేషన్‌లు, రోడ్డుకు ఇరువైపులా, మీటింగ్ ప్రాంతాలలో అన్ని హోర్డింగులను తక్షణమే తొలగించేలా సంబంధిత అధికారులు, ఈఆర్‌ఓలు, ఎంపిడిఓలతో మాట్లాడాలని అన్నింటినీ తక్షణమే తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. ఎఫ్‌ఎస్‌టి టీంలు క్షేత్ర స్థాయిలో పర్యటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల కమీషన్ సూచనలు తప్పనిసరిగా పాటించి ఎన్నికల నిర్వహణ కోసం అన్ని విధాలా సన్నద్ధంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## జగన్ పాలనకు ఏకపక్ష తీర్పు ఇచ్చేందుకు ప్రజలు సిద్ధం

### ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



ప్రొద్దుటూరు, మార్చి 17, ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనకు రాబోయే ఎన్నికలలో ఏకపక్షంగా తీర్పు ఇచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు.

# రైల్వే కోడూరు ఉమ్మడి అభ్యర్థి శ్రీధర్ ?



రాజంపేట అర్బన్ మార్చి17, ప్రభాతవార్త

రైల్వే కోడూరులో తెలుగుదేశం- జనసేన- బిజెపి ఉమ్మడి అభ్యర్థి ఎంపిక కొలిక్కి వచ్చినట్లు విశ్వశనీయ వర్గాల ద్వారా తెలిసింది. ఓబులవారిపల్లె మండలం ముక్కావారిపల్లె ప్రస్తుత గ్రామపంచాయతీ సర్పంచ్ అరవ శ్రీధర్ అభ్యర్థిత్వం పట్ల టిడిపి- జనసేన నాయకత్వం మొగ్గు చూపుతున్నట్లు సమాచారం.90 చర్చలు కొలిక్కి వచ్చిన తర్వాతే ఐవీఆర్ఎస్ సర్వే జరిగినట్లు తెలిసింది. ఇప్పుడు వరకు ఓబులవారి పల్లి మండలంలో ఏ పార్టీ కూడా అభ్యర్థిని ఎంపిక చేసిన దాఖలాలు లేవు. ఈ నేపథ్యంలో తెలుగుదేశం పార్టీలో ఇన్చార్జిగా బాధ్యతలు స్వీకరించిన ముక్కారూపానంద రెడ్డి శ్రీధర్ అభ్యర్థితో పై పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లారు. పొత్తులో భాగంగా రైల్వే కోడూరు అసెంబ్లీ స్థానం జనసేనకు కేటాయించే విషయమై ఇరుపక్షాలు ఒక నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం. ఎవరికి ఈ రిజర్వుడు స్థానం కేటాయించినా అభ్యర్థి మాత్రం శ్రీధర్ అని సమాచారం. కర్నూల్ లో బీటెక్ పూర్తి చేసిన శ్రీధర్ విద్యావంతుడు కావడంతో పార్టీ అధినేతలు శ్రీధర్ వైపే ముగ్గు చూపుతున్నారని సమాచారం.

# మరోసారి అవకాశం కల్పించండి

### తంబళ్లపల్లె వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి ద్వారకనాథ్‌రెడ్డి




మదనపల్లె(ములకలచెరువు), మార్చి 17 ప్రభాతవార్త :

మరోసారి తంబళ్ళపల్లె ఎమ్మెల్యేగా నియోజకవర్గ ప్రజలుఆశీర్వదించాలని తంబళ్లపల్లె వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి కోరారు. ఆదివారం ములకలచెరువు మండలం కాలువపల్లె గ్రామంలోని పలు గ్రామాల్లో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మరోసారి తంబళ్ళపల్లె ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని పులివెందుల తరహాలో అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా వైకాపా పాలనలో నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. వైకాపా చేపట్టిన నవరత్నాలు పథకాల ద్వారా ఎంతో మంది పేద కుటుంబాలకు జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అండగా నిలిచిందని అన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో మరోసారి వైకాపాకు ఓటు వేసి ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకుందామని సూచించారు. పలు గ్రామాల్లో పెద్దరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి దృష్టికి ప్రజలు సమస్యలను తీసుకువచ్చారు. త్వరలో జరిగే ఎన్నికల్లో వైకాపా అధికారంలోకి రాగానే గ్రామాలో నెలకొన్న సమస్యలుర పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి సాయిలీల, ఉమామహేష్, జడ్పిటిసి మోహన్‌రెడ్డి ఎంపిటిసి అయేషా, చాంద్‌బాషా, వైస్ ఎంపిపి మల్లికార్జున, జిల్లా కార్యవర్గ సభ్యులు రవీంద్రారెడ్డి, విశ్వనాథ్, అముదాల మధుసూదనరెడ్డి, నాయకులు ఉపేందర్‌రెడ్డి, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి.. గుండెల్లో పెట్టుకుంటా..

## : టీడీపీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి




గాలివీడు, మార్చి 17(ప్రభాతవార్త):

ఒక్క అవకాశం ఇస్తే నియోజకవర్గ ప్రజల్ని గుండెల్లో పెట్టుకుంటానని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అభ్యర్థించారు. ఆదివారం గాలివీడు మండలం కరిమిరెడ్డిగారిపల్లెలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగసభలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సమక్షంలో వైకాపా నాయకులు రాష్ట్ర మాజీ రెడ్డి సంఘం అధ్యక్షుడు కసిరెడ్డి వెంకటశివారెడ్డి, మాజీ ఐటి వింగ్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ, అన్నమయ్య జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు మల్లిఖార్జున వారి అనుచరవర్గంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ గడిచిన ప్రభుత్వంలో ప్రజలు అన్ని రకాలుగా మోసపోయారని సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారన్నారు. ప్రభుత్వ కార్యాలయాలైన పోలీస్‌స్టేషన్లు గ్రామ సచివాలయాలు, రెవెన్యూ కార్యాలయాలను వైకాపా కార్యాలయాలుగా మార్చి వ్యవస్థను భ్రష్టు పట్టించిన ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అరాచకాలకు చరమగీతం పాడే రోజులు దగ్గరపడ్డాయన్నారు. సంక్షేమ పథకాలకు పెద్దపీట వేశామని గొప్పలు చెప్పుకునే వైకాపా ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుండా ఉద్యోగులకు రావాల్సిన హక్కులను కాలరాస్తూ అర్హులైన రైతులకు అందాల్సిన ట్రాన్స్‌ఫార్మర్లు అందకుండా మోకాలొడ్డి వ్యవస్థలను నిర్వీర్యం చేశారని ధ్వజమెత్తారు. మండలంలోని వెలిగల్లు జలాశయం ప్రధాన కాలువ లైనింగ్ పనులు పూర్తి చేయకుండా అప్పటి గుత్తేదారు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి చేతివాటం ప్రదర్శించి కాలువలు గాలికొదిలేయడంతో చివరి ఆయకట్టుకు నీళ్లందక రైతులు అవస్థలు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అరాచక పాలన నుండి జ్రలు బయటపడాలంటే చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని గుర్తుకు చేశారు. దశాబ్దాల కాలంగా తన తండ్రి నాగిరెడ్డి, సోదరుడు నారాయణరెడ్డి శాసనసభ్యులుగా ప్రజలకు సేవలందించిన కుటుంబం నుంచి వచ్చిన తనకు ఒక్క అవకాశం కల్పిస్తే నియోజకవర్గ ప్రజలను గుండెల్లో పెట్టుకుని చేసుకుంటానన్నారు. బీసీలకు నిజంగా న్యాయం జరిగేది ఒక్క తెలుగుదేశం పార్టీలో మాత్రమేనని గుర్తుకు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కటుకున్న భార్యను కడతేర్చారు భర్త

### -పోలీస్టేషన్లో లొంగిపోయిన వైనం



# ఒకే ఒక్కడు

# నాడు విన్నింగ్ - నేడు మిస్సింగ్

### ఆయనే మేడా మల్లికార్జునరెడ్డి



రాజంపేట అర్బన్ మార్చి 16, ప్రభాతవార్త

రాజకీయాల్లో శాశ్వత శత్రుత్వం, మిత్రుత్వం ఎప్పటికీ కొనసాగదనేది ఎంత నిజమో అవకాశం రానపుడు కూడా ఇదే పరిస్థితి అక్షర సత్యం. జిల్లాలో వైసిపి గాడిలో గెలిచిన ఏకైక శాసనసభ్యుడు ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి నేడు ఒకే ఒక్కడిగా సిట్టింగ్ ఎమ్మెల్యేలకు టికెట్ ఇచ్చి, మేడాకు ఇవ్వలేదు. తాజాగా జగనమోహన్‌రెడ్డి ప్రకటించిన అభ్యర్థుల్లో మేడాకు మాత్రమే టికెట్ రాలేదు. 2014 ఎన్నికల్లో ఉమ్మడి కడప జిల్లాలో రాజంపేట మినహా మిగతా 9 అసెంబ్లీ స్థానాల్లో విజయదుందుభి మోగించారు. మేడా మాత్రమే టిడిపి అభ్యర్థిగా విజయదుందుభి మోగించారు. 2019 ఎన్నికల్లో అదే మల్లికార్జునరెడ్డి టిడిపిని వీడి వైసిపిలో చేరారు. అందరితో పాటు జిల్లాలో భారీ మెజార్టీతో గెలిచారు. ఆర్థిక అంగబలంలో మేటిగా మారి జిల్లా రాజకీయాల్లో మేడా కుటుంబం క్రియాశీలకంగా మారింది. ఈ దశలో టికెట్ ఖరారు అనే ప్రచారం కూడా జరిగింది. మరో దశలో మల్లికార్జునరెడ్డికే టికెట్ ఖరారు చేస్తూ పార్టీ అధిష్టానం సంకేతాలిచ్చింది. క్లైమాక్స్‌లో ఊహించని రీతిలో అనుకోని సంఘటనలు తెరమీదికి రావడంతో మల్లికార్జునరెడ్డికి టికెట్ ఇవ్వకుండా నిరాకరించారు. ఆయన సోదరుడు రఘునాథరెడ్డికి రాజ్యసభ్యునిగా అవకాశం కల్పించారు. ఉమ్మబి కడప జిల్లాలో ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి అభ్యర్థిత్వం మాత్రమే కరారైంది. తాజాగా నేడు ఇడుపులపాయలో ప్రకటించిన జాబితాను పరిశీలిస్తే మల్లికాంర్జునరెడ్డికి తప్ప మిగతా అందరూ సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఉండడంతో సర్వత్రా చర్చనీయాంశమైంది. తనతో పాటు 9మంది ఎమ్మెల్యేలకు టికెట్ ఖరారు చేసిన జగన్ మల్లికార్జునరెడ్డికి మాత్రమే పక్కన ఉంచి అమర్‌నాథ్‌రెడ్డికి టికెట్ ఖరారు చేశారు. 2014లో ఒకే ఒక్కడిగా విన్నింగ్ కొట్టి 2024లో లూజింగ్‌గా మారారు. ఇదే రాజకీయమంటే.

### ఎన్నికల ప్రవర్తన నియమావళిని

# తుచా తప్పక పాటించాలి

## జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి విజయరామరాజు

## రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులతో సమావేశం

కడప కలెక్టరేట్,మార్చి 17,ప్రభాతవార్త:సాధారణ పార్లమెంట్,2024 ఎన్నికలను ప్రశాంతంగా ,పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల నియమావళిని తుచా తప్పక పాటించాలని జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి వి.విజయ్ రామరాజు,రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు.ఆదివారం స్థానిక కలెక్టరేట్ లోని బోర్డ్ మీటింగ్ హాలులో,ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై,అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి వి.విజయ్ రామరాజు సమీక్ష సమావేశం నిర్వహించారు.జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్,నగర కమీషనర్,డిఆర్వో గంగాధర్ గౌడ్,అసిస్టెంట్ కలెక్టర్లు మౌర్య భరద్వాజ్,ప్రత్యూష,లతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికలు అత్యంత ప్రాధాన్యతతో కూడినవని,ఎన్నికల నిర్వహణలో అధికారుల పాత్ర ఎంతవుందో రాజకీయ పార్టీల నుండి కూడా అంతే సహకారం అవసరం అన్నారు.ప్రతి ఒక్కరూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తుచా తప్పక పాటించాలన్నారు.ఎన్నికల నోటీఫికేషన్ రావడం జరిగిందని పార్టీలకు సంబంధించిని గుర్తులు,రాజకీయ పార్టీల నేపథ్యం ఉన్న పర్సన్స్‌కు సంబంధించిన ఫోటోలను అన్ని కార్యాలయాలు,ప్రైవేటు,పబ్లిక్ ప్రదేశాలలో పూర్తిగా ఎన్నికల నిబంధనల మేరకు తొలగించాలన్నారు.ఎన్నికల విధి నిర్వాహణ లో రిటర్నింగ్,సహాయ రిటర్నింగ్ అధికారులు ప్రతి అంశాన్ని సూక్ష్మ దృష్టితో పరిశీలిస్తూ,చిత్తశుద్ధితో భాధ్యతాయుతంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు.మాస్టర్ ట్రైనర్లు పోలింగ్ అధికారులకు పూర్తి స్థాయిలో శిక్షణ కూడా ఇవ్వడం జరిగిందన్నారు.సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ గా గుర్తింపబడిన ప్రతి కేంద్రంలో రెండు వెబ్ కామ్స్,మైక్రో అబ్జర్వర్ ను నియమించడం జరిగిందన్నారు.కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉంటుందని,ఎన్నికల కమిషన్ ఆదేశాలకు అనుగుణంగా ఎన్నికల సిబ్బంది తమ విధులను నిర్వహించాల్సి ఉంటుందన్నారు.ఆ మేరకు ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా ఎన్ని పోలింగ్ కేంద్రాల్లో అన్ని సదుపాయాలతో పాటు,ఎన్నికల విధుల నిర్వహణకు ఎలాంటి కొరత లేకుండా సిబ్బందిని సంసిద్ధం చేయడం జరిగిందన్నారు.రాష్ట్రా ఎన్నికల కమిషన్ విధి విధానాల మేరకు,జిల్లాలో అన్ని కార్యక్రమాలు ప్రణాళిక బద్ధంగా చేపట్టడం జరుగుతుందన్నారు.అయితే తుది జాబితా పరంగా జిల్లాలో మొత్తం 1941 పోలింగ్ స్టేషన్లు ఉండగా,అభ్యంతరాలు,అభ్యర్థనలను స్వీకరించి సవరణలు పూర్తి చేయగా ప్రస్తుతం జిల్లాలో పోలీస్ స్టేషన్ ల సంఖ్య 1963 కి చేరిందన్నారు.ఈ వివరాలన్నింటిని ఎన్నికల కమిషన్ కు అందజేయడం జరుగుతుందన్నారు.ఫ్లెక్సీలు,బ్యానర్ల తొలగింపు:తక్షణ చర్యల్లో భాగంగా ప్రభుత్వ కార్యాలయాల్లో గుర్తించిన ఫోటోలను,పోస్టర్లను మరియు ఫ్లెక్సీ బ్యానర్లను 24 గంటల్లో తొలగించడానికి చర్యలను చేపట్టడం జరిగిందన్నారు.అలాగే బహిరంగ ప్రదేశాల్లో తొలగించే చర్యలను చేపట్టడం జరిగిందన్నారు.సభల సమావేశాలకు ముందస్తు అనుమతి:ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున,ఎన్నికల ప్రక్రియ ముగిసే,వరకు అన్ని రాజకీయ పార్టీలు,పోటీలో ఉన్న అభ్యర్థులు,ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లింఘించరాదు అన్నారు.సభలు,సమావేశాలు,వాహనాలు అన్ని ముందస్తు అనుమతి పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గాలకు చెందిన ఆర్వోలు,డిఐఓ విజయకుమార్,సంబంధిత అధికారులు,రాజకీయ పార్టీల ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# వచ్చేది జగన్ ప్రభుత్వమే..

- టీడీపీ, జనసేన బీజేపీ కూటమిని ప్రజలు నమ్మరు
- వైకాపా గల్ఫ్, కువైట్ కన్వీనర్లు ఇలియాస్ బీహెచ్, ముమ్మడి బాలిరెడ్డి



## రాబోయే ఎన్నికలలో వైసీపీకి చావుదెబ్బ



చిన్నమండెం, మార్చి 17(ప్రభాతవార్త): రాయచోటి పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో మాజీ సర్పంచ్ చింతం వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో మాజీ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రెడ్డివరప్రసాద్‌ను నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాముడు మాట్లాడుతూ బీసీలలో, నిరుద్యోగులలో పట్టున్న వరప్రసాద్ పార్టీలోకి రావడం సంతోషకరమన్నారు. రాబోయే ఎన్నికలలో బీసీలు, నిరుద్యోగుల పూర్తిగా టీడీపీ అండగా నిలవనున్నారని విశ్వాసం వ్యక్తం చేశారు. మాజీ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ వరప్రసాద్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలోకి రావడం పుట్టింటికి వచ్చినట్లుందన్నారు. గత ఐదేళ్లలో బీసీలు తీవ్ర వివక్షకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఎన్నడూ లేనన్ని తప్పుడు అట్రాసిటీ కేసులు బీసీలపై వైసీపీ ప్రభుత్వం పెట్టిందన్నారు. ఒక్క రూపాయి నిధులు కూడా బీసీ కార్పొరేషన్లకు కేటాయిచకుండా బీసీలను నిండా ముంచారన్నారు. రాబోయే ఎన్నికలలో బీసీలు వైసీపీకి చావు దెబ్బ కొట్టబోతున్నారన్నారు. రాయచోటిలో టీడీపీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు చింతం వెంకట్రామిరెడ్డి, ఇంజటి రమేష్ పాల్గొన్నారు.

## దళితులకు తీరని అన్యాయం చేసిన సీఎం జగన్

### - టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు



కడప వైద్యవిభాగం, మార్చి 17, ప్రభాతవార్త: దళిత వర్గాలకు ఏటా బడ్జెట్‌లో కేటాయించిన నిధులు నవరత్నాలకు మళ్లించి సీఎం జగన్ దళితులకు తీరని అన్యాయం చేశారని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు తెలిపారు. 26వ డివిజన్ మాసాపేట టీడీపీ కార్యాలయంలో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. భూమి కొనుగోలు పథకం ద్వారా రైతుల నుంచి భూమి ఎకరా 10 లక్షల నుంచి రూ.15లక్షలకు కొనుగోలు చేసి దళిత రైతు కూలీలకు ఇచ్చేవారు. అర్హులైన నిరుద్యోగ యువతకు ట్రాక్టర్లు, ఎన్నోవాలు, మినీ లారీలు, ప్యాసింజర్లు, ఆటలు తదితర పథకాలు అమలయ్యేవి. అన్ని వర్గాల వారికి పారిశుద్య కార్మికులు, స్కావెంజర్లు, చర్మకారులు, డప్పు కళాకారులకు అత్యధికంగా నిధులు మంజూరు చేసి ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా చంద్రబాబునాయుడు కృషి చేశారని జగన్‌మోహన్‌రెడ్డి ఈ పథకాలన్నీ నిర్వీర్యం చేసి దళిత వర్గాలకు తీరని అన్యాయం చేసిన దళిత ద్రోహి సీఎం జగన్ అని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో తెదేపాను గెలిపించి చంద్రబాబును సీఎం చేయాలని అప్పుడే అన్ని వర్గాల ప్రజలకు పథకాలు మళ్లీ అందుతాయన్నారు. ఈ కార్యక్రమంటీడీపీ జిల్లా అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసులురెడ్డి ఆదేశాలతో కడపలో జరిగాయన్నారు. క్లస్టర్ ఇన్‌ఛార్జి టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాసాపేట శివ, 28వ డివిజన్ ఇన్‌ఛార్జి రాఘవ సమావేశంలో పాల్గొన్నారు.

## చరిత్రలో నిలవాలంటే చదువే మూలం

### - చదువుతోనే అభివృద్ధి సాధ్యం- భయం వీడితో విజయమే

- శాంతి సేవా సొసైటీ



కడప వైద్యవిభాగం, మార్చి 17, ప్రభాతవార్త: చరిత్రలో గొప్ప వారిగా చెప్పుకునే ప్రతి ఒక్కరూ ఎంతో కష్టపడి చదివిన వారేనని మీరు కూడా అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తు తరాల వారికి నీవు ఆదర్శంగా నిలవడం కోసం నేటి నుంచే కష్టపడి చదివి చరిత్రలో నిలవాలని బద్వేలు పాతిమ చర్చీ విచారణ గురువులు రెవ ఫాదర్ గొడుగునూరు విజయరావు (ప్రత్యేక ఆహ్వానితులు) పునీత యోహాన్ చర్చీ (మాసాపేట) విచారణ గురువులు రెవ ఫాదర్ గుడిమే దేవ సహాయం, ఆరోగ్యమాత పుణ్యక్షేత్ర డైరెక్టర్ ఫాదర్ ఎండీ ప్రసాదరావు, రిటైర్డ్ ప్రిన్సిపల్ ఏలూరి ప్రభుదాస్ తెలిపారు. శాంతిసేవా సొసైటీ ఆధ్వర్యంలో కథోలిక సెయింట్ జాన్ చర్చీ మాసాపేట, ఆరోగ్యమాత పుణ్యక్షేత్రంలో పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు పరీక్షా సమాగ్రిని ఉచితంగా అందజేసి వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శాంతి సేవా సొసైటీ సభ్యులు మడగలం మనోహర్, ఎలిజబెత్, పావని తదితరులు పాల్గొన్నారు

### వైఎస్ఆర్‌సీపీ వాణిజ్య విభాగం జిల్లా కమిటీ జనరల్ సెక్రటరీగా

## దాసరి మధుసూధన్‌రెడ్డి



గాలివీడు, మార్చి 17(ప్రభాతవార్త): వైఎస్ఆర్‌సీపీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ వాణిజ్య విభాగ జిల్లా కమిటీని అధిష్టానం నియమించింది. ఇందులో భాగంగా వైఎస్ఆర్‌సీపీ అన్నమయ్య జిల్లా వాణిజ్య విభాగ జనరల్ సెక్రటరీగా గాలివీడు మండలం గోరాన్‌చెరువు గ్రామానికి చెందిన వైఎస్ఆర్‌సీపీ యువ నాయకులు దాసరి మధుసూధన్‌రెడ్డిని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పదవికి న్యాయం చేయడంతో పాటు భవిష్యత్తులో వైఎస్ఆర్‌సీపీ పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. అలాగే తన ఎన్నికకు సహకరించిన పార్టీ అనుబంధ విభాగాల కోఆర్డినేటర్లకు, రాజంపేట పార్లమెంట్ సభ్యుడు మిథున్‌రెడ్డి, అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిలకు రాష్ట్ర డీఓపీ జల్లా సుదర్శన్‌రెడ్డి, మండల వైకాపా కన్వీనర్, వైస్ ఎంపీపీ యదుభూషణ్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు నాగభూషణ్‌రెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ ఖాదర్‌మొహిద్దీన్‌లకు, మండల వైసీపీ ముఖ్య నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

### వైఎస్ఆర్‌సీపీ మైనార్టీసెల్ విభాగం

## జిల్లా కార్యదర్శిగా ఎస్‌కె నిజాముద్దీన్



గాలివీడు, మార్చి 17(ప్రభాతవార్త): వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా వైకాపా మైనార్టీ విభాగం కమిటీని నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు కేంద్ర పార్టీ కార్యాలయం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. పార్టీ మైనార్టీ సెల్ విభాగం జిల్లా కార్యదర్శిగా గాలివీడు మండల వైకాపా మైనార్టీ యువ నాయకులు ఎస్‌కే నిజాముద్దీన్‌ను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా నిజాముద్దీన్ మాట్లాడుతూ తన నియామకానికి కృషి చేసిన నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డిలకు, రాష్ట్ర జిల్లా మైనార్టీ విభాగాల అధ్యక్షులకు, స్థానిక మండల వైకాపా నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఎన్నికలలో పార్టీ విజయానికి, పార్టీ అభివృద్ధికి, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డిల గెలుపుకు నిరంతర కృషి చేస్తామని తెలిపారు.

## జిల్లా ముస్లిం మైనార్టీ ప్రధాన కార్యదర్శిగా ఫరూక్ అహ్మద్



కమలాపురం, మార్చి 17, ప్రభాతవార్త: తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి ఆదేశాల మేరకు జిల్లా ముస్లిం మైనార్టీ అధ్యక్షులు ఖాదర్ బాషా కమలాపురం నియోజకవర్గం, కమలాపురం నగర పంచాయతీకి జి.ఫరూక్ అహ్మమ్మద్‌ను కడప జిల్లా తెదేపా ముస్లిం మైనార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ నియామక పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాఘవరెడ్డి, కరీముల్లా (రెడ్డి కరీం), 19వ వార్డు కౌన్సిలర్ అజ్మతుల్లా, టైలర్ జాఫర్ (డిసెంట్), తాజుద్దీన్ (మోహన్ బీడీ), అఫ్రోజ్, ఖాజామొద్దీన్ (బీటెక్), యూనిట్ ఇన్‌ఛార్జి పరంధామరెడ్డి, రాష్ట్ర వాణిజ్య కార్యదర్శి శీలం ప్రభాకర్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### రాజకీయాలలో పెను మార్పులు- యువత అండదండలతో..

## టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి విజయకేతనం ఎగురవేస్తుంది

- ముక్కా సాయివికాస్ రెడ్డి



ఓబులవారిపల్లె, మార్చి 17, ప్రభాతవార్త: ఆంధ్ర రాష్ట్ర రాజకీయాలలో పెను మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఎలక్షన్ కోడ్ మొదలు కావడంతో ప్రతిపక్షాల ప్రచార జోరు కూడా పెరిగింది. టీడీపీ, జనసేన, బీజేపీలు కూటమిగా ముందుకు సాగడానికి నిర్ణయించుకున్నాయి. చంద్రన్న సారథ్యంపై ఉన్న నమ్మకంతో ముక్కా రూపానందరెడ్డి భరోసాతో రైల్వేకోడూరు, కొర్లకుంట నుంచి టీడీపీలోకి భారీ సంఖ్యలో చేరికలు జరిగాయి. ఆదివారం ముక్కా రూపానందరెడ్డి తనయుడు ముక్కా సాయి వికాస్‌రెడ్డి నేతృత్వంలో రైల్వేకోడూరు, కొర్లకుంటకు చెందిన యువ నాయకులు, కార్యకర్తలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరిలో హరీష్, మోడీ మహేంద్ర, ఎమిడి కల్యాణ్, పొలంరెడ్డి శ్రీను, హరికృష్ణ, విష్ణు, ప్రకాష్, ,ఆపే. ఓబిలి నర్సింహా, షేక్ చాను, కొరముట్ల మధన్, చీలి జగదీష్, శివ, ఆచారి, ఉదయగిరి, విజయ్, సుమంత్, చౌదరి, కె.సునీల్, మణికంఠ, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## కలికిరిలో పోలీసుల కవాతు



కలికిరి, మార్చి 17, ప్రభాతవార్త: కలికిరి మండల కేంద్రంలో ఆదివారం కలికిరి పోలీసులు, కేంద్ర బలగాలు సంయుక్తంగా మండల కేంద్రంలో కవాతు నిర్వహించారు. ఈ కవాతు కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లా జేసీ ఫార్మన్ అహ్మద్‌ఖాన్ ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా డీఎస్పీమహబూబ్ బాషా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. అదే విధంగా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు పోలీసు సిబ్బందికి రాజకీయ పార్టీ నాయకులు, ప్రజలు సహకరించాలని డీఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో కలికిరి సీఐ ఆర్.మోహన్, పోలీసు సిబ్బంది, కేంద్ర బలగాలు ర్యాలీలో పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్‌తో మండలంలో తొలగిన పార్టీల బ్యానర్లు

కలికిరి, మార్చి 17, ప్రభాతవార్త: శనివారం ఎన్నికల కోడ్ రావడంతో మండల స్థాయి అధికారులు అప్రమత్తం అయ్యారు. ఎంపీడీవో రామకృష్ణ వెంటనే పంచాయతీ అధికారులతో సమావేశం నిర్వహించి పంచాయతీలలో వివిధ పార్టీలకు సంబంధించిన ఫ్లెక్సీలను, బ్యానర్లను, పార్టీల జెండాలను తొలగించాలని పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. దీంతో పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో పర్యటిస్తూ పార్టీలకు చెందిన బ్యానర్లు, ఫ్లెక్సీలను సిబ్బందితో తొలగించారు. మర్రికుంటపల్లె పంచాయతీలో పంచాయతీ కార్యదర్శి గాయత్రి, గజ్జలవాండ్లపల్లె, పాత హరిజనవాడ, వివిధ గ్రామాల్లో పర్యటించి వివిధ పార్టీలకు చెందిన ఫ్లెక్సీలను తొలగించారు. 14 పంచాయతీల్లో పంచాయతీ అధికారులు ఎంపీడీవో ఆదేశాల మేరకు బ్యానర్లు, ఫ్లెక్సీలు తొలగించి ఎన్నికల కమిషన్ నియమావళిని ప్రతి ఒక్కరూ పాటించాలని ప్రజలకు అవగాహన కల్పించారు.



## ఇసుక ట్రాక్టరు సీజ్- డ్రైవరు, ఓనరు అరెస్ట్

రామాపురం, మార్చి 17, ప్రభాతవార్త: కర్నూలు-చిత్తూరు 40వ జాతీయ రహదారిలోని రామాపురం మండలం బండపల్లి సమీపంలో ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను రాయచోటి వైపు తీసుకెళ్తూండడంతో ఇసుక ట్రాక్టరును తమ సిబ్బందితో దాడి చేసి ట్రాక్టరును, డ్రైవరును, ఓనరును అరెస్టు చేసినట్లు ఎస్సై వి.ఎల్.ప్రసాద్‌రెడ్డి తెలిపారు. రామాపురం మండలం హసనాపురం పంచాయతీ కుమ్మరపల్లి సమీపంలో ఉన్న వంకల్లో నుంచి ఇసుకను తరలిస్తూ ఉండగా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని పోలీసులకు సమాచారం రావడంతో బండపల్లి బస్టాప్ సమీపానికి వెళ్లగానే ట్రాక్టర్లను అదుపులోకి తీసుకొని ట్రాక్టరు ఓనర్ డ్రైవర్ నిత్యలపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## నేటి నుంచి పదో తరగతి పరీక్షలు

రామాపురం, మార్చి 17, ప్రభాతవార్త: మండలంలోని ఆదర్శ పాఠశాలలో సోమవారం నుంచి ఈనెల 28 వరకు 10వ తరగతి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఎంఈవో రామకృష్ణుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 13 పాఠశాలల నుంచి 384 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారన్నారు. ఈ 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష కేంద్రం ఆదర్శ పాఠశాలలో పరీక్షలు ఉంటాయన్నారు. పరీక్షలు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు ఉంటుందన్నారు. విద్యార్థులు పరీక్ష కేంద్రంలోకి 30 నిమిషాలు ముందుగా చేరుకోవాలన్నారు. ఈ పరీక్షలకు సంబంధించి సీఎస్‌గా చంద్రశేఖర్, బషీర్ అహ్మద్, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్ రమణారెడ్డి, నారాయణలు నిర్వహిస్తారని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 6వ తరగతి నుంచి 9 వరకు చదువుతున్న విద్యార్థులు మధ్యాహ్నం నుంచి పాఠశాలు ఉంటాయన్నారు.

## జయాదిత్య న్యూరో కేర్‌లో అత్యాధునిక వైద్య సేవలు

- అన్ని రకాల న్యూరో సమస్యలకు ఆధునిక చికిత్సలు
- ప్రముఖ న్యూరో ఫిజీషియన్ డా.వి.గణేష్



కడప వైద్యవిభాగం, మార్చి 17, ప్రభాతవార్త: కడప నగరంలోని జయాధిత్య న్యూరో కేర్‌లో అన్ని రకాల న్యూరాలజీకి సంబంధించిన ఆరోగ్య సమస్యలకు అత్యాధునిక వైద్య సేవలు అందిస్తున్నట్లు ప్రముఖ న్యూరో ఫిజీషియన్ డా.గణేష్ వల్లంపల్లి తెలిపారు. ఆదివారం నగరంలోని ద్వారకానగర్‌లో ఉన్న జయాదిత్య న్యూరో కేర్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నగరంలోని ద్వారకా నగర్‌లో అత్యాధునిక వసతి సౌకర్యాలతో తమ సొంత భవనంలో జయాదిత్య న్యూరో కేర్‌ను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గత 6 సంవత్సరాలుగా తమను ఆదరిస్తున్న రాయలసీమ ప్రాంత ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. పక్షవాతం, మూర్ఛ వ్యాధి, తలనొప్పి, మూతి వంకర పోవడం, మెడ, నడుం నొప్పి, వెన్నుపూస సమస్యలు, తిమ్మిర్లు, అరికాళ్ల మంటలు తదితరాలకు నాణ్యమైన చికిత్సలు అందిస్తున్నామన్నారు. వణుకు, పార్కిన్, సోనిజం, తల తిరుగుట, తూలుట లాంటి వ్యాధులకు కూడా మెరుగైన వైద్యం ఉందన్నారు. అలాగే చిన్నపిల్లలు, సమస్యలు, మరియు అన్ని రకాల వ్యాధులకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. 24 గంటలు అత్యవసర వైద్య సేవలు, ఫిజియోథెరపీ, మెడికల్ ల్యాబ్, ఫార్మసీ సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయన్నారు. రాయలసీమ ప్రాంత ప్రజలకు నాణ్యమైన మెరుగైన న్యూరాలజీ వైద్య సేవలు అందించడమే తమ లక్ష్యమన్నారు. ఇతర వివరాలకు జయాదిత్య న్యూరో కేర్ సెల్ నంబరు 7995325152 ను సంప్రదించాలని ఆయన కోరారు.

## అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా బత్తిని నాగమల్లిరెడ్డి



తంబళ్లపల్లె, మార్చి 17, ప్రభాతవార్త: తంబళ్లపల్లె జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో తంబళ్లపల్లె మండలం గుండ్లపల్లి పంచాయతీ వేమారెడ్డిగారిపల్లెకు చెందిన సీనియర్ లాయర్ బత్తిని నాగమల్లిరెడ్డిని తంబళ్లపల్లె జేసీజే కోర్టులో గవర్నమెంట్ అసిస్టెంట్ ప్లీడర్‌గా ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం నియామక ఉత్తర్వులు ఇచ్చినట్లు తెలిపారు. ఆయన ఇకపై అసిస్టెంట్ ప్లీడర్‌గా తంబళ్లపల్లె కోర్టులో కొనసాగనున్నారు. ఈయన తంబళ్లపల్లె, మదనపల్లెలో గల కోర్టులలో న్యాయవాదిగా కక్షిదారులలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన ఎంపికపై తంబళ్లపల్లె జేసీజే కోర్టులోని న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, మండలంలోని అధికారులు, ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

## శ్రీనివాసరెడ్డి గృహంలో ఆత్మీయ సమావేశం



కడప వైద్యవిభాగం, మార్చి 17, ప్రభాతవార్త: కడప నగరంలోని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డప్ప గారి శ్రీనివాసులురెడ్డి ఇంట్లో ఆదివారం కడప నియోజకవర్గం టీడీపీ, జనసేన, బీజేపీ నేతల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. మూడు పార్టీల ఉమ్మడి పోరాటంతో కడ అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి రెడ్డప్పగారి మాధవరెడ్డిని గెలిపించే లక్ష్యంతో ముందుకు సాగాలని వారు తీర్మాణం చేశారు. అలాగే 37వ డివిజన్ సాయిపేటలో మాధవిరెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా బాబు స్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ నిర్వహించి చంద్రబాబునాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించి వచ్చే ఎన్నికల్లో తెదేపాను గెలిపించాలని ప్రజలను కోరారు. 36వ డివిజన్ నుంచి అనిల్‌కుమార్, సన్నీ ఆధ్వర్యంలో డివిజన్ వాసులను తెదేపా కండువా కప్పి పార్టీలోకి మాధవిరెడ్డి ఆహ్వానించారు. ఈ కార్యక్రంలో యువరాజ్, సుబ్బారెడ్డి, తెదేపా బీసీ రాష్ట్ర కార్యదర్శి కోయిలకుంట్ల శ్రీనివాసులు, ఇలియాస్, నబభీకోట శ్రీనివాసులు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికల షెడ్యూల్‌రాకతో ప్రజల్లోఉత్సాహం



పెద్దమండ్యం మార్చి 17 ప్రభాతవార్త ఎన్నికలషెడ్యూల్‌రాకతో ప్రజల్లో కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నెల కొందని టిడిపిమాజి అధ్యక్ష్యుడు నానబాలప్రసాద్ అన్నారు.ఇన్నిరోజులువైసీపి అరాచక పాలనలో విసిగివేసారిఎన్నోఅవమానాలు, ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రజలకు బ్రిటీష్‌పాలననుండి స్వాతంత్రం వచ్చినంత సంబరాల్లో ప్రజలు కార్యకర్తలు వీధుల్లో నిర్భయంగాబయట తిరుగుతున్నారనిఅన్నారు.ఇకఏనాయకుడికి ఏఅధికారికి భయపడాల్సిన అవసరంలేదనిస్వేచ్ఛగా తిరగచ్చన్నారు.అరాచకాలకు పాల్పడితేఅడ్డుకోడానికి కేంద్రబలగాలు మండలాల్లో ఇప్పటికే కవాతులు నిర్వహించారన్నారు.ఎవ్వరికి భయపడకుండా అరాచకపాలనను అంతమొందించడానికి తెలుగుదేశంపిలుస్తుందిరా కదలిరావాలని పిలుపునిచ్చారు.ఆదివారంచిలకలూరిపేటలోజరుగుతున్న ప్రజాగళంకు నియోజకవర్గం ఉమ్మడి ఎమ్మెల్యేఅభ్యర్థిజయచంద్రారెడ్డితో కలసిపలువాహనాల్లో వేలసంఖ్యలో ప్రజలు టిడిపిఅభిమానులు కార్యరకర్తలు తరలివెళుతున్నట్లు తెలిపారు.

## దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం



వేంపల్లె, మార్చి 17, ప్రభాతవార్త : వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని జడ్పీటీసీ సభ్యుడు ఎం.రవికుమార్‌రెడ్డి అన్నారు. మానవతా సంస్థ అధ్యక్షుడు చల్లా బాలాజీ ఆధ్వర్యంలో వేంపల్లెలోని వైఎస్ఆర్ సర్కిల్ వద్ద బస్‌షెల్టర్ ప్రాంతంలో ఆదివారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. దీనిని రవికుమార్‌రెడ్డి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. మానవత సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలను ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వైకాపా కన్వీనరు చంద్ర ఓబుళరెడ్డి, మానవత సంస్థ వ్యవస్థాపకులు రామచంద్రారెడ్డి, ఛైర్మన్ చక్రపాణిరెడ్డి, సహాయ ఛైర్మన్ రవిశంకర్‌గౌడ్, డైరెక్టరు డాక్టర్ రాజారాం, ఓబుళరెడ్డి, అనీల్‌కుమార్‌రెడ్డి, ఎంపీటీసీ భారతి, కోశాధికారి శ్రావణ్‌కుమార్, డాక్టర్ అరుణ్, గోపి, నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ సూపర్ సిక్స్‌తో ప్రజలు సుభిక్షం



వేంపల్లె, మార్చి 17, ప్రభాతవార్త : టీడీపీ అమలు చేయబోయే సూపర్‌సిక్స్ పథకాలతో ప్రజలు సుభిక్షంగా ఉంటారని పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథరెడ్డి అన్నారు. ఆదివారం వేంపల్లె మండలంలోని పాములూరులో మహబూబ్‌బాషా, హాజీబాషా, బాబావలి, రఫి, షఫి, వల్లి, అరీఫ్, మస్తాన్‌వలి, శ్రీరాములు, శివహుసేన్ బాషా, మహమ్మద్, శివగంగాధర్, అబ్దుల్, తదితర 18 కుటుంబాల వారు టీడీపీలో చేరారు. వీరికి మారెడ్డి రవీంద్రనాథరెడ్డి కండువాలు కప్పి టీడీపీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి, ప్రజాభివృద్ధి, టీడీపీ అధినేత చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. సీఎం జగన్ అన్నివర్గాల ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. సంక్షేమం పేరిట సంక్షోభం సృష్టించిన ఘనత జగన్‌దే అన్నారు. యువత ఉపాధి కోసం ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని వైకాపా నమ్మబలికి మోసగించిందన్నారు. షాదీఖానాల నిర్మాణం, దుల్హన్ పథకం, ఇమామ్‌లకు, మౌజన్‌లకు గౌరవవేతనం కల్పించింది టీడీపీ ప్రభుత్వమే అన్నారు. ప్రజల నుండి టీడీపీకి మంచి ఆదరణ లభిస్తోందన్నారు. వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనరు రామమునిరెడ్డి, సీనియర్ నేతలు మహమ్మద్ షబ్బీర్, బాలస్వామిరెడ్డి, జగన్నాథరెడ్డి, ఎన్ఎస్ దర్బార్, ఆర్.వి.రమేష్, కిషోర్, చంటి, నాగభూషణం, బాలకృష్ణారెడ్డి, పాపిరెడ్డి, మహమ్మద్, షరీఫ్, తెలంగాణ వలి, అల్లాబకాష్, దక్కా రమేష్, వేమకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కోడూరు నియోజకవర్గంలో పెను మార్పులు

### సంచలనంగా మారనున్న కోడూరు రాజకీయం



రైల్వేకోడూరు, అర్బన్, మార్చి 17, ప్రభాతవార్త: ఆంధ్రరాష్ట్ర రాజకీయాలలో పెను మార్పులు చోటే చేసుకుంటున్నాయి.ఎలక్షన్ కోడ్ మొదలు కావడంతోటే ప్రతిపక్షాల ప్రచార జోరు కూడా పెరిగింది.టీడీపీ,జనసేన,బీజేపీ పార్టీలు కూటమిగా ముందుకు సాగడానికి నిర్ణయించుకున్నాయి. చంద్రన్న సారధ్యం పై ఉన్న నమ్మకంతో,ముక్కా రూపానందరెడ్డి భరోసాతో ఆయన చేస్తున్నటు వంటి సహాయ సహకారాలను,నిరుపేదలకు అండగా ఉండడంలోనూ,గ్రామాలు గ్రామాలే టిడిపి తీర్థం పుచ్చుకుంటున్నాయి.రైల్వేకోడూరు,కొర్లకుంట నుంచి టిడిపిలోకి భారీ సంఖ్యలో చేరికలు జరిగాయి.ఈ రోజు ముక్కా రూపానందరెడ్డి తనయుడు శ్రీ ముక్కా సాయి వికాస్ రెడ్డి నేతృత్వంలో రైల్వేకోడూరు,కొర్లకుంట కు చెందిన యువ కార్యకర్తలు,నాయకులు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు.రూపానంద్ రెడ్డి లాంటి నాయకత్వం మేం ఎప్పటినుంచో కోరుకుంటున్నామని,అభివృద్ది లేని పాలనను,లేనిది ఉన్నట్లుగా చూపించే నాయకులను,ఎలక్షన్ కోడ్ దగ్గర పడటంతో ప్రతిరోజు శంకుస్థాపనలు చేస్తున్న వీరిని చూస్తే ఓటమి భయం పుట్టిందని అనుకోవచ్చు,గత 20 సంవత్సరాలుగా లేని అభివృద్దిని ఇప్పుడు ఈ ఐదు సంవత్సరాల్లో ఇక చేస్తామంటూ ముందుకు వస్తున్న ఎవరని నమ్మేది లేదని ఇక మా అడుగులు టిడిపి వైపేనని తెగేసి చెబుతున్న కార్యకర్తలు.వీరిలో కొరముట్ల హరీష్,మోడీ మహేంద్ర,ఎమిడి కళ్యాణ్,పొలంరెడ్డి,శ్రీను,పి.హరికృష్ణ,కోయి.విష్ణు,కోయ ప్రకాష్,ఎస్.చాను,ఓబిలి నరసింహా,షేక్ చాను,కొరముట్ల మదన్,చీలి జగదీశ్,శివ ఆచారీ,ఉదయగిరి విజయ్,సుమంత్ చౌదరి,కూని సునీల్,నోశిన మణికంఠ రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## కమిటీ అధ్యక్షుడిగా రాజశేఖర్‌రెడ్డి



తంబళ్లపల్లె, మార్చి 17, ప్రభాతవార్త: తంబళ్లపల్లె మండల కేంద్రం సమీప లోని మల్లయ్య కొండ మల్లికార్జున స్వామి అన్నదాన కమిటీ ఛైర్మన్‌గా రాజశేఖర్‌రెడ్డి ఏకగ్రీవమయ్యారు. ఉపాధ్యక్షుడిగా వై.భాస్కర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా నారాయణరెడ్డి, ఉప కార్యదర్శిగా నరసింహారెడ్డి, కోశాధికారిగా అశోక్‌కుమార్‌రెడ్డి, కార్యదర్శిగా శివకుమార్ నాయుడుతో పాటు 12 మంది సభ్యులు మరియు ఆరు మంది ముఖ్య సలహాదారులు ఎన్నికయ్యారు. మల్లికార్జున స్వామి అన్నదాన కమిటీ కొండ కింద మదాతంబావి వద్ద వేలాది మందికి అన్నదానం చేయడం ఆనవాయితీ, రాబోయే రోజుల్లో ఈ అన్నదాన కమిటీని మరింత విస్తృత పరిచి ఇంకా ఎక్కువ మందికి అన్నదానం చేయడానికి కృషి చేస్తామని నూతన కమిటీ ఛైర్మన్ సభ్యులు విలేకరులకు తెలిపారు.

### వైకాపా విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన

## కార్యదర్శిగా రామ్‌లక్ష్మణ్‌రెడ్డి



పులివెందుల రూరల్, మార్చి 17, ప్రభాతవార్త వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రామలక్ష్మణ్‌రెడ్డి నియమితు లయ్యారు. ఈ మేరకు వైఎస్ఆర్‌సీపీ అధిష్ఠానం ఉత్తర్వు లు జారీ చేసింది. పులివెందుల మున్సిపాలిటీపరిధి .లోని పెద్దరంగాపురం గ్రామానికి చెందిన రామలక్ష్మణ్‌రెడ్డి వైఎస్ఆర్‌సీపీలో చురుగ్గా వ్యవహరిసు న్నారు. ఈయనకు పదవి కేటాయించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

### బిసిఆర్ కు టికెట్ ఇవ్వకుంటే

## టిడిపి పార్టీకి రాజీనామా చేస్తాం

### మండల తెలుగుదేశం పార్టీ యువత

సిద్దవటం మార్చి 17,ప్రభాతవార్త: సిద్దవటం మండలం మాధవరంలో ఆదివారం తెలుగు యువత పుత్త సుధీర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు అసెంబ్లీ టికెట్ పై రాష్ట్ర అధినాయకత్వం దోబూచులాట తగదని పార్టీ కోసం కార్యకర్తల కోసం అహర్నిశలు కష్టపడుతూ నియోజకవర్గంలో అన్ని మండలాల్లో బూతు స్థాయి నుండి పార్టీ పటిష్టం కోసం కృషి చేసి కార్యకర్తలకు అండగా నిలబడి అధికార వైసిపి పార్టీ వైఫల్యాలు ఎండ కడుతు తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవ కోసం కృషి చేసిన నియోజకవర్గ ఇన్చార్జి బత్యాల చంగల్ రాయుడుకు టికెట్ కేటాయించాలని లేనిపక్షంలోసిద్దవటంమండలవ్యాప్తంగా రాజీనామాలు చేస్తామని తెలియజేశారు గత ఎన్నికల్లో ఓటమి చవిందిన నిత్యం కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీ కార్యక్రమిలు నిర్వహిస్తూ సభలు సమావేశాలు ఇదేమి ఖర్మ రాష్ట్రానికి బాదుడే బాదుడు భవిష్యత్తు గ్యారెంటీ,ఇసుక ధరల పెంపుపై,విధ్యుత్ పెనుబారంపై ప్రభుత్వ వైఫల్యాలను ఎండ గడుతు నిరసన కార్యక్రమాలు చేశారని ఇలాంటి వ్యక్తికి టికెట్ ఇవ్వడంలలో జాప్యం జరుగుతుందని వెంటనే అధిష్టానవర్గం పరిశీలించి టికెట్ కేటాయించాలని లేనిపక్షంలో మూకుమ్మడిగా రాజీనామాలు చేస్తామని తెలుగు యువత అధ్యక్షులు పుత్త సుధీర్,శివానంద,ఐ టిడిపి ఉపాధ్యక్షులు మునయ్య,గ్రామ పంచాయతీ వార్డు మెంబర్ చంగయ్య నియోజకవర్గ కార్యదర్శి రామచంద్రయ్య,ఎస్సీ సెల్ అధ్యక్షులు బాణాల హరి ప్రసాద్,మామిళ్ల వెంకటేష్,గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి హరి ప్రసాద్ రైతు శోకాధికారి నాగేంద్ర తదితర మండల తెలుగు యువత కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేటి నుండి 10వ తరగతి పరీక్షలు

వీరబల్లి, మార్చి17, ప్రభాత వార్త : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేటి నుండి అనగా సోమవారం నుండి 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. మండలంలోను 10 ఉన్నత పాఠశాలల నుండి 384 మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరు అవుతున్నారు.

### గర్భిణులు, బాలింతలు

## జాగ్రత్తలు తీసుకోవాలి

వేంపల్లె, మార్చి 17, ప్రభాతవార్త : గర్భిణీ, బాలింత మహిళలు జాగ్రత్తలు తీసుకోవాలని అంగన్వాడీ కేంద్రాల సూపర్‌వైజరు బి.నాగరత్న సూచించారు. మండలంలోని అమ్మగారిపల్లె అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గర్భిణి, బాలింతలు మంచి పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. పోషకాహారం, రక్తహీనత, ముర్రుపాలు, తదితర వాటిపై తల్లులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఏఎన్ఎం యశోద, మహిళా పోలీసు వైష్ణవి, అంగన్వాడీ టీచరు ప్రసన్న, ఆశావర్కర్లు, తదితరులుపాల్గొన్నారు.



## గోనెసంచుల పైకం, కమిషన్లును వెంటనే చెల్లించాలి



పీలేరు, మార్చి 17(ప్రభాతవార్త)ః ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి డీలర్లకు చెల్లించాల్సిన గోనెసంచుల పైకం మరియు పెండింగ్ కమిషన్లను వెంటనే చెల్లించాలని రాష్ట్ర చౌకదుకాణాల డీలర్ల సంఘం సభ్యులు మరియు పీలేరు మండల డీలర్ల సంఘం కార్యదర్శి పసుపులేటి వెంకటరమణ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. కరోనా గడ్డు కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా డీలర్ల నుంచి బియ్యం కొనే సంచులను ప్రభుత్వం నిర్బంధంగా తీసుకుని వాటికి పైకం చెల్లిస్తామని చెప్పి ఇంతవరకు చెల్లించలేదని అలాగే పెండింగ్‌లో ఉన్న కమిషన్లు కూడా చెల్లించలేదని వాపోయారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఆయా బియ్యం గోదాముల అధికారుల నుంచి వివరాలు సేకరించి వెంటనే డీలర్లకు న్యాయం చేయవలసిందిగా కోరారు.

## అన్నమయ్య జిల్లా కార్యదర్శిగా అజయ్‌కుమార్



పీలేరు, 17 ప్రభాతవార్తః వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్నమయ్య జిల్లా యువజన విభాగ కమిటీలో పీలేరు నియోజకవర్గం నుంచి కలికిరి గ్రామం కు చెందిన వేషాల అజయ్‌కుమార్ గారికి అన్నమయ్య జిల్లా కార్యదర్శిగా నియమించిన సందర్భంగా కలికిరి మండల యూత్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో కలికిరి మండల యూత్ నాయకులు కెఎంఆర్ బావాజాన్, షాహీర్‌బాష, సుధాకర్, విజయ్, శివ, తదితరులు పాల్గొన్నారు.

### నేటి నుంచి 10వ తరగతి పరీక్షలు

## హాల్ టిక్కెట్టు ఉన్న ప్రతి విద్యార్థికి ఉచితం

పీలేరు, మార్చి 17 ప్రభాతవార్తః 10వ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు అందరూ హాల్ టిక్కెట్ చూపించి ఆర్టీసీ బస్సులలో మీ పరీక్షా కేంద్రం వరకు ఉచితంగా ప్రయాణించి పరీక్షలు వ్రాయుటకు అనుమతించబడును కావున విద్యార్థులు ఈసదవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పరీక్షలు బాగా రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణులై అభివద్ధిలోకి రావాలని డిపో మనేజరు బండ్లకుమార్ తెలిపారు. పరీక్షల సమయమునకు అనుకూలంగా బస్సులను నడుపుటకు తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## ఎంపీ, ఎమ్మెల్యేలను మనసారా ఆశీర్వదించండి

పీలేరు, మార్చి 17 ప్రభాతవార్తః



రాబోయే సార్వత్రిక ఎన్నికలలో ఎంపీ, ఎమ్మెల్యేలను ఆశీర్వదించాలని పీలేరు, కేవి.పల్లె ఎన్నికల ఇన్‌చార్జి పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జీవి.శ్రీనాధరెడ్డిలు అన్నారు. ఆదివారం పట్టణంలోని ఆర్టీసీ నల్లగుట్ట, ఎస్‌కేడీ నగర్‌లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాలలో అభివద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించారు. ఏప్రభుత్వం చేయని అభివద్ధిని వైసీపీ ప్రభుత్వం వంద శాతం హామీలు అమలు చేసి ప్రతి పేద వానికి ఏదో ఒకరూపంలో సంక్షేమ పథకం అందింది. కావున సంక్షేమ పథకాలు కొనసాగాలంటే రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డిని, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిని గెలిపించి రాష్ట్రానికి రెండోసారి జగనన్నను సీఎం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జీవి.శ్రీనాదరెడ్డి, వైస్ ఎంపీపీ ఎన్‌వి.చలపతి, సర్పంచి జీనత్‌షఫీ, స్టాంపుల మస్తాన్, చైతన్యరెడ్డి,నాయకులు నరసింహారెడ్డి, సాంబశివారెడ్డి, జయచంద్రారెడ్డి, చక్రధర్, తదితర వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### బంజారా సేవాసంఘం నాయకులు

## కేవి.పల్లె గురుకుల పాఠశాలకు విద్యాసామగ్రి పంపిణీ



కేవి.పల్లె, మార్చి 17 ప్రభాతవార్తః పీలేరు బంజారా సేవా సంఘం నాయకులు కేవి.పల్లె గురుకుల పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు విద్యాసామగ్రినివి తరణ చేసి బంజారా నాయకులు హరినాయక్, చంద్రశేఖర్ నాయక్, రామమూర్తి నాయక్, నాగేశ్వరనాయక్, అనిల్‌నాయక్, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటమి భయంతోనే వైకాపా నాయకులు ఆరోపణలు



### టిడిపి మైనార్టీ నాయకులు

మదనపల్లె, మార్చి 17 ప్రభాతవార్త : ఓటమి భయంతోనే వైకాపా నాయకులు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్‌బాషాపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని టిడిపి మైనార్టీ నాయకులు తెలిపారు. ఆదివారం టిడిపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో టిడిపి రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎస్.ఎ.మస్తాన్, ఎస్.ఎం.రఫి, నాగూర్‌వల్లి, పఠాన్‌ఖాదర్‌ఖాన్, దాదాఫీర్, షంషీర్‌లు మాట్లాడుతూ రెండు రోజుల క్రితం వైకాపా మైనార్టీ నాయకులు టిడిపిపై అసత్య ప్రకటనలు చేయడంపై వారు విరుచుకుపడ్డారు. గతంలో షాజహాన్‌బాషా ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు వక్ఫ్‌బోర్డు ఆస్తులను పరిరక్షించడమే కాకుండా నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశారనన్నారు. రాజంపేట ఎంపి మిథున్‌రెడ్డిలో ఓటమి భయం నెలకొందని దీంతోనే వారి పార్టీకి చెందిన నాయకులను ఉసికొలిపి లేనిపోని ప్రకటనలు గుప్పిస్తున్నారన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడిన వైకాపాకు ప్రజలే బుద్ది చెబుతారన్నారు. మాజీ టౌన్‌బ్యాంకు ఛైర్మెన్ నాదేళ్ళ విద్యాసాగర్ మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమానికి టిడిపినే పెద్దపీఠ వేసిందన్నారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు మైనార్టీల అభ్యున్నతికి ఎంతో కృషి చేసిందన్నారు. షాజహాన్‌బాషా ప్రజాధరణ చూసి ఓర్వలేకనే వైకాపా నాయకులు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలుస్వామి, సుధాకర్, నాదేళ్ళ శివ, బోర్‌వెల్ మదుసూదన్‌రెడ్డి, సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైకాపాలోనే ముస్లింలకు అధిక ప్రాధాన్యత

### నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్



మదనపల్లె, మార్చి 17 ప్రభాతవార్త : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ముస్లింలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్ తెలిపారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర నూర్‌బాషా ముస్లిం సంక్షేమ సంఘం అధ్యక్షులుగా నియమించబడ్డ కె.ఖాదర్‌వల్లికి నియామకపు పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా వైకాపా ముస్లిం మైనార్టీలకు పెద్దపీట వేసిందన్నారు. ఎమ్మెల్యే టికెట్టు స్థానాల్లో కూడా రాష్ట్రంలో అత్యధికంగా వైకాపానే ఇచ్చిందన్నారు. వచ్చే ఎన్నికల్లో వైకాపాను గెలిపించి మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని ఎన్నుకోవాలన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ దేశాయ్ తిప్పారెడ్డి మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం ముస్లింలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. ఈ సందర్భంగా కోళ్ళబైలుకు చెందిన పలువురు వైకాపా పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మెన్ జింకా చలపతి, నూర్‌బాషా సంక్షేమ సంఘం సభ్యులు, కోళ్ళబైలుకు చెందిన రాజు, దినేష్, మనోహర్‌రెడ్డి, కిట్టా, వంశీ, రెడ్డికుమార్,లోకేశ్వర్, మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ వర్కర్స్ అధ్యక్షులుగా సురేష్‌కుమార్



మదనపల్లె, మార్చి 17 ప్రభాతవార్త : మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులుగా వర్రి సురేష్‌కుమార్, కార్యదర్శిగా నాగరాజు ఎన్నుకోబడ్డారు. ఆదివారం రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మదనపల్లె జనరల్‌బాడీ సమావేశం జరిగింది. యూనియన్ ఆర్గనైజర్ సెక్రటరీ మస్తాన్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన జీఓలను వెంటనే అమలు చేసి చనిపోయిన కార్మికులకు రూ.25వేలు, రిటైర్డు బెనిఫిట్ రూ.75వేలు ఉద్యోగాలు కల్పించాలన్నారు. సురేసకుమార్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరిం చాలన్నారు. కార్మికులకు మంజూరైన పనిముట్లను పంపిణీ చేయాలన్నారు. ఈకార్యక్రమంలో వృద్విరాజ్, మధు, వాసు, బాగ్యలక్ష్మి, వెంకటరత్నమ్మ, ఉమారాణి, ఓబులేస్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య పరిష్కారం ఎంపిటిసి మస్తాన్



రామసముద్రం, మార్చి 17 ప్రభాతవార్త : రామసముద్రం మండలంలోని దిగువపేట ఎంపిటిసి మస్తాన్ వేసిన తాగునీటి బోరుతో నీరు పుష్కలంగా పడింది. దీంతో తాగునీటిసమస్యల తీరినట్లేనిని మస్తాన్ తెలిపారు. తాగునీరు బోరు దాదాపు 400అడుగుల్లో పుష్కలంగా నీరుర పడడంతో గ్రామస్థులు ఎంతో సంతోషించారు. పాత బిసి హాస్టల్ సమీపంలో మరో వేసి తాగునీటిసమస్య తలెత్తకుండా చూస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపిపి గంగాధర్‌నాయుడు ప్రజలు పాల్గొన్నారు.

## కటుకున్న భార్యను కడతేర్చారు భర్త

### -పోలీస్టేషన్లో లొంగిపోయిన వైనం





లక్కిరెడ్డిపల్లె,మార్చి 17,ప్రభాతవార్త: కట్టుకున్న భర్త కాలయముడిగా మారి భార్యను సున్నీతో గొంతు నులిమి చంపి గుట్టు చప్పుడు కాకుండా సరాసరి పోలీసు స్టేషన్లో లొంగిపోయిన భర్త,మండలంలోని కుర్నూతల గ్రామ పంచాయతీ లోని బొమ్మేనపల్లె లో ఆదివారం తెల్లారు జామున రమణమ్మ 32 అనే వివాహితను తన భర్త బొమ్మేపల్లి యోగానందరెడ్డి తెల్లవారు జామున సున్నీతో(పైట కొంగు)తో గొంతునులిమి హత్యచేసినట్లు సిఐ జీవన్ గంగనాధబాబు తెలిపారు.సిఐ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి బొమ్మేపల్లి యోగానందరెడ్డి రమణమ్మను 8 సంవత్సరాల క్రితం పెండ్లమర్రి మండలం నల్లయ్యగారిపల్లెలో వివాహనం చేసుకున్నాడు వీరికి 5 సంవత్సరాలు వయసు పాప ఉంది.యోగానందరెడ్డి మృతురాలు రమణమ్మ రెండవ వివాహం చేసుకున్నాడని ఇతని ముందు భార్య చనిపోవడంతో రమణమ్మను రెండవ వివాహం చేసుకున్నాడు.ఈ వీరిద్దరి మధ్య తరచు గొడవలు పడేవారని దీంతో తెల్లవారు జామున పథకం ప్రకారం యోగానందరెడ్డి సున్నీతో గొంతునులిమి చంపాడని తనే స్వయంగా పోలీసు స్టేషన్ వచ్చి తెలియచేశాడని దీంతో వెంటనే సిఐ జీవన్ గంగనాధబాబు.ఎస్ఐ విష్ణువర్దన్ పోలీసు సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు.అంతే కాకుండా డాగ్స్వాడ్స్ టీమ్ పరిశీలించారు.ఈ మేరకు పోస్టుమార్టం కోసం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పంచనామ చేసి యోగానందరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## గంగమ్మతల్లికి ఘనంగా పూజలు

లక్కిరెడ్డిపల్లె,మార్చి 17,ప్రభాతవార్త: అనంతపురం గ్రామంలో వెలసిన గంగమ్మతల్లికి ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఘనంగా పూజలు నిర్వహించారు.గంగమ్మ జాతర జరిగి మొదటి ఆదివారం కావున భక్తులు జాతరలో కిక్కిరిశారు.ఉదయం నుంచి భక్తులతో క్యూలైన్లు నిండిపోయాయి ఇప్పటికే ఏర్పాట్లన్ని పూర్తిచేశారు.జాతర ప్రాంగణమంతా శుభ్రం చేశారు ఆలయ ఈఓ రవీంద్రరాజు ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు.భక్తులకు త్రాగునీరు అన్ని వసతుల ఏర్పాటు చేశారు.అనంతరం వచ్చిన భక్తులకు చెల్ల వంశీయులు గంగయ్య గణేషు చంద్రశేఖర్ భక్తులకు చిత్రప్రసాధన అందచేసి దర్శన భాగ్యాన్ని కల్పించారు ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది మార్కండేయ నారాయణమ్మ మధుసూదన్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.అమ్మవారికి వెండి గొడుగు వితరణ అనంతపురం గంగమ్మ తల్లికి ఆదివారం దేవుని కడపకు చెందిన సుబ్బరాయుడు కుటుంబ సభ్యులు గంగమ్మ తల్లికి 12 తులాల వెండి గొడుగును ఆలయ ఈఓ రవీంద్ర రాజుకు అందజేశారు.ఈ సందర్బంగా సుబ్బరాయుడు మాట్లాడుతూ 12 వేల విలువగల వెండి గొడుగును అమ్మవారికి మొక్కుబడి ఉండడం వలన తమ కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారికి గొడుగును అందజేయడం జరిగిందన్నారు.

## బిజెపి పాలనకంటే బ్రిటీష్ పాలనే మేలు

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి హరినాథ్‌రెడ్డి

మదనపల్లె, మార్చి 17 ప్రభాతవార్త : బిజెపి పాలనకంటే బ్రిటీష్‌పాలనే మేలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హరినాథ్‌రెడ్డి, ఈశ్వరయ్యలు తెలిపారు. ఆదివారం ఎస్టీయూ భవన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ 2024ఎన్నికల్లో సిపిఐ పార్టీ సిద్దాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలన్నారు. లక్ష్యాలతో పనిచేద్దాం ఇండియా కూటమిని గెలిపించుకొందామన్నారు. టిడిపి, వైసిపికి ఓటు వేస్తే బిజెపి ఖాతాలోకి వెలుతాయన్నారు. బిజెపి అరాచకాల నుంచి దేశాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కలమతాలకు అతీతంగా అందరూ కలసి బిజెపిని ఓడించాలన్నారు. రైతు వ్యతిరేక ప్రభుత్వంగా ఉన్న బిజెపి ప్రభుత్వానికి త్వరలోనే బుద్ది చెపుతారన్నారు. రాష్ట్రంలో కమ్యూనిస్టులు లేకపోతే అడిగేవారు దిక్కులేరన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యవర్గసభ్యులు క్రిష్ణప్ప, సాంబ, మనోహర్‌రెడ్డి, సుదీర్, విశ్వనాథ్ నాయక్, చిన్నయ్య, పట్టణ కార్యదర్శి మురళీలు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో గర్బిణీ మృతి



మదనపల్లెక్రైం, మార్చి 17 ప్రభాతవార్త : అనారోగ్యంతో గర్బిణీ మృతి చెందిన సంఘటన మదనపల్లెలో జరిగింది. వివరాలిలావున్నాయి. నిమ్మనపల్లె మండలం తవళం పంచాయితీ, కుమ్మరపల్లెకు చెందిన దేవరాజు భార్య మహిత(22)గర్భవతి. ఆదివారం కాన్పునొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108 వాహనంలో మదనపల్లెకు తీసుకొస్తుండగా మార్గమద్యంలో మూచ్ఛవ్యాధికి గురైంది. మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తీసుకువచ్చిన అమెను వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మొదటి కాన్పులో జన్మించిన బిడ్డ కూడా ఏడాది క్రితం మృతి చెందాడు. గర్బిణీ మృతి చెందడంతో ఆ కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు.

## కోడ్ ఉల్లంగన అతిక్రమిస్తే చర్యలు తప్పవు

రామసముద్రం, మార్చి 17 ప్రభాతవార్త:



ఎన్నికల కోడ్ ఉల్లంఘన అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఎంపిడిఓ నారాయణ స్వామి అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి రావడంతో అధికారులు అప్రమత్తం అయ్యారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో ఎంపిడిఓ నారాయణస్వామి, సిబ్బంది బ్యానర్లు, గోడపత్రికలు అతికించిన వాటిని తొలగించారు. అంబేద్కర్ సర్కిల్‌లోని ప్లెక్సీలు, బ్యానర్లు, పోస్టర్లను తీసివేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## టెన్త్ పరీక్షలకు సర్వం సిద్దం



రామసముద్రం, మార్చి 17 ప్రభాతవార్త : మండల కేంద్రంలో పదవ తరగతి పరీక్షలకు సర్వం సిద్దం మండల జడ్పిహైస్కూల్ హెచ్ఎం చిట్టిబాబు, విద్యాధికారిణి హేమలతలు తెలిపారు. జడ్పిహైస్కూల్‌లో 270, ఏపి మోడల్ స్కూల్‌లో 280, కస్తూరిబాగాంధీ పాఠశాలలో 100మంది విద్యార్థులు రాయనున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాలలో పర్నీచర్, విద్యుత్, తాగునీర, సిసి కెమరాలు వంటి సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు. పరీక్ష రాసే విద్యార్థులు ఎలక్ట్రానిక్ పరికరాలను పరీకాకేంద్రాల్లోకి అనుమతి లేదన్నారు. 144సెక్షన్ అమలులో ఉంటుందని ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు.

## ఐడియా ప్రెజెంటేషన్‌ఈవెంట్‌లో మిట్స్ విద్యార్థుల ప్రతిభ



మదనపల్లె, మార్చి 17 ప్రభాతవార్త : మిట్స్ ఇంజనీరింగ్ కలాశాలో బిటెక్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు విజయవాడలోని కెఎల్ యూనివర్శిటిలో జరిగిన అవిస్కార్ స్టూడెంట్స్ ఇన్నోవేషన్ కాంపిటేషన్ ఫర్ స్టార్ట్ అప్‌లో ఇడియా ప్రెజెంటేషన్‌లో ఈవెంట్‌లో ప్రతిభ కనపరిచి జాతీయ స్థాయిలో విజేతలుగా నిలిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు. వెండిటోర్ రీఫైనింగ్ రిటైల్ అను అంశంపై సాంబశివ, సాయి, బాల్లి, ఎస్.సాయిత్రిలోక్‌లు ఇడియా ప్రెజెంటేషన్ ఈవెంట్‌లో ప్రదర్శించినందుకు గానూ జాతీయ స్థాయినలో టాప్5వ స్థానంలో నిలిచినట్లు ఆయన అన్నారు. గెలుపొందిన విద్యార్థులను కరస్పాండెంట్ డాక్టర్ ఎస్. విజయభాస్కర్‌చౌదరి, ఈడి కీర్తినాదేళ్ళ ప్రిన్సిపాల్, డాక్టర్ సి.యువరాజ్, విభాగాధిపతి డాక్టర్లు కుసుమ తదితరులు అభినందనలు తెలిపారు.

## మదనపల్లె పరిసర ప్రాంతాల్లో కార్డెన్ సర్చ్:సిఐ యువరాజ్



మదనపల్లెక్రైం, మార్చి 17 ప్రభాతవార్త : మదనపల్లె పట్టణం రెండవ పోలీస్‌స్టేషన్ పరిధిలోని చీకలుగుట్ట, శివాజినగర్, ఎస్టేట్ పరిసర ప్రాంతాలలో మదనపల్లె టూటౌన్ సిఐ యువరాజ్, కేంద్రబలగాలతో, పోలీస్ సిబ్బందితో ఆదివారం కార్డెన్‌సర్చ్ నిర్వహించారు. ఇందులో భాగంగా పాత నేరస్తుల ఇళ్ళపై నిగా ఉంచి, అందులోని అక్రమ నాటుసారా విక్రయిస్తున్న వారి ఇండ్లను సోదా చేస్తుండగా అందులో ఓ వ్యక్తి నుంచి ఐదులీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు. ప్రజలు తమ ఓటుహక్కును నిర్బయంగా వినియోగించుకోవాలని చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన వారనికి చట్టపరమైన కఠినచర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్డెన్‌సెర్చ్‌లో ఎస్ఐ వెంకటసుబ్బయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## పీలేరులో టిడిపి జెండా రెపరెపలాడాలి

### రాష్ట్ర మాజీ ఆర్టీఐ కమిషనర్ ఇంతియాజ్‌అహ్మద్



గుర్రంకొండ, మార్చి 17, ప్రభాతవార్త రాష్ట్రంలో మేలో జరిగే ఎన్నికల్లో టిడిపి జెండా రెపరెపలాడాలని రాష్ట్ర మాజీ ఆర్టీఐ కమిషనర్ ఇంతియాజ్‌అహ్మద్ అన్నారు. ఆదివారం గుర్రంకొండలో తెలుగుదేశంపార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సంధర్బంగా ఇంతియాజ్‌అహ్మద్ మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ తోఅన్ని వర్గాల వారికి న్యాయం జరుగుతుందని అన్నారు. గ్రామస్థాయి నుండీ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి పార్టీని అధికారంలోకి తేవాలని తమవంతు కృషి చేయాలని కోరారు. నిత్యావసర సరుకుల ధరలు పెరిగిపోయాయని, ఏది కొనాలన్నా ప్రజలు భయభ్రాంతులకు గురువుతున్నారని అన్నారు. రైతులుకు డ్రిప్‌లు కూడా అందించలేని స్థితిలో ప్రభుత్వం వుందని అన్నారు. ప్రజలకు ఇచ్చేది కొంత అయితేలాగేది చాలా ఎక్కువ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నౌషాద్‌అహ్మద్, ఎంపిటిసి ఏజాజ్‌అహ్మద్, నాయకులు కుమార్, నక్కా సతీష్,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫోటో:టిడిపి కార్యాలయంలో మాట్లాడుతున్న ఇంతియాజ్‌అహ్మద్.

## నేటి నుంచి పదవ తరగతి పరీక్షలుఏర్పాట్లు పూర్తి

ఒంటిమిట్టమార్చి17ప్రభాతవార్త:నేటి నుంచి పదవ తరగతి పరీక్షలు ప్రారంభమవుతున్నట్లుమండల విద్యాశాఖాధికారి వెంకటసుబ్బయ్య తెలిపారు... మండలంలో 3 పరీక్షలు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు.ఒంటిమిట్టలోనిఉన్నత పాఠశాల,కొత్తమాదవరంలోని ఉన్నత పాఠశాల,కొండమాచుపల్లిలోని యస్‌బిఆర్‌యస్ జూనియర్ కళాశాల,లలో పరీక్షలు జరగనున్నయి.మూడు సెంటర్లకు ఛీఫ్‌లను,డిపార్ట్‌మెంట్‌ఆఫీసర్‌లను నియమించారు.ఉదయం 9.30నుంచి12.45 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. పరీక్షలకు సంబందించి అన్ని ఏర్పాటు చేసినట్లు ఎంఈఓ వెంకటసుబ్బయ్యతెలిపారు.

### బిసిఆర్‌కు టికెట్ కేటాయించాలి..

## లేకుంటే రాజీనామాలు చేస్తాం: మండల టిడిపి నాయకులు



ఒంటిమిట్టమార్చి17ప్రభాతవార : రాజంపేట ఆసెంబ్లీ టిడిపి టికెట్‌ఇన్‌చార్జి బత్యాల చంగల్‌రాయులు కుపార్టీ ఆదిష్టానం ఇవ్వాలని మండల టిడిపి నాయకులు తీర్మానం చేశారు. ఆలాకాకుండా వైకాపా కోవర్టులకు పార్టీ టికెట్ ఇస్తే పార్టీకి రాజీనామా చేస్తామని మండల టిడిపి నాయకులు తెలిపారు. స్దానిక హరితా హోటల్‌లోమండల టిడిపి నాయకులు సమావేశం నిర్వహించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ పార్టీ కష్ట కాలంలో పార్టీకి, నాయకులకు కార్యకర్తలకు చంగలరాయులు తోడుగా వున్నరన్నారు. గత 5 సంవత్సరాలు పార్టీ బలోపేతానికి కృషి చేశారు. ఆదికార పార్టీ తప్పిదాలను ప్రజలలోకి తీసుకోని పోయారన్నారు.గడచిన కాలంలో ఆయన నియెజకవర్గంలోని అన్ని గ్రామ లలో పర్యటించి పార్టీ ని బలోపేతం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మండ లపార్టీ ఆద్యక్షుడుగజ్జ ల నరసింహారెడ్డి,మండల మహిళా నాయకురాలు ఒబినేసి సుబ్బమ్మ,నాయకులు పివిరమణ,డాక్టర్ జిలానీ బాషా,కిరణ్‌స్వామి,మ మిళ్ళ ఈశ్వరయ్య,తుమ్మలకుంట ఈశ్వరయ్య, డాక్టర్ కృష్ణా,ఆంజనేయరెడ్డి, కరిమల బాషా, మౌలాలి,మెదుగుల హరి,వెంకటసుబ్బయ్య,ఆమానుల్లా, రోశయ్య,వెంకటసుబ్బయ్య ,చెంచుగారిపల్లి సుబ్బన్న తదితరులుపాల్గోన్నారు.

## జేఎన్‌టీయూలో నమూనా పార్లమెంటు

పీలేరు, మార్చి 17 ప్రభాతవార్తః



రానున్న సార్వత్రిక ఎన్నికలలో యువత ఓటు దేశ భవిష్యత్తుపై ఆధారపడి ఉంటుందని జేఎన్‌టీయూ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు అన్నారు. గత రెండు రోజులుగా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ అపర్ణ, నెహ్రూవిభజన కేంద్రం ఆధ్వర్యంలో కలికిరి జేఎన్‌టీయూ కళాశాలలో జరుగుతున్న పలు సాంస్కతిక కార్యక్రమాలుతో పాటు ఓటు హక్కును యువత ఎలా ఉపయోగించుకోవాలని తెలియజేస్తూ సమావేశం నిర్వహించడం తెలిసిందే, ఈసందర్భంగా ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు ప్రభాతవార్తతో మాట్లాడుతూ 2024లో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా యువత ఆధ్వర్యంలో జరుగుతున్నాయని, ముఖ్యంగా యువత ఓటే ప్రధాన కారణమవుతుందని గతంలో వాజ్‌పేయ్ ప్రభుత్వం కూడా ఒక్క ఓటుతోనే అపజయం పాలైన సంగతి తెలిసిందేనని, దీంతోజేఎన్‌టీయూ కళాశాలలో జరుగుతున్న ఓటుహక్కు ఉన్న ప్రతి ఒక్క విద్యార్థి ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా జేఎన్‌టీయూ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఫుడ్ టెక్నాలజీ విద్యార్థులు నిర్వహించిన మాక్‌పార్లమెంటు సమావేశం అందరిని ఆకట్టుకుందని ఆయన తెలియజేశారు.

## స్పందన కార్యక్రమం తాత్కాలిక రద్దు

రాయచోటి, మార్చి 17, ప్రభాత వార్త : సార్వత్రిక ఎన్నికలు 2024 సందర్భంగా సోమవారం నుంచి ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు స్పందన అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్, ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి స్పందన ఫిర్యాదులను సమర్పించేందుకు కలెక్టరేట్‌కు రావద్దని జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## టీడీపీ నుంచి వైసీపీలోకి పలు కుటుంబాలు చేరిక




బద్వేలు అర్బన్ , మార్చి 17 ప్రభాతవార్త : బద్వేలు మున్సిపాలిటి పరిధిలోని 11వ వార్డులో గల గట్టుపల్లె పునరావాస కాలనీలో మున్సిపల్ అధ్యక్షులు సుందరామిరెడ్డి ఆద్వర్యంలో టీడీపీ నుంచి పలు కుటుంబాలు వైసీపీలోకి చేరాయి. వారికి ఎమ్మెల్సీ డిసి.గోవిందరెడ్డి , ఎమ్మెల్యే డాక్టర్ సుధ, వైసీపీ యువ నాయకులు ఆదిత్యరెడ్డి చేతుల మీదుగాపార్టీ కందువా కప్పి పార్టీలోకి ఆహ్వానం పలికారు. అనంతరం ఎమ్మెల్సీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే సుధ, యువ నాయకులు ఆదిత్యరెడ్డిలు మాట్లాడుతూ గత 5 సంవత్సరాలుగా వైసీపీ ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన పలువురు టీడీపీ నాయకులు వైఎస్సార్ సీపీ పార్టీలో చేరడం జరిగిందన్నారు. రాబోయే ఎన్నికలలో ప్రజలందరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధ, ఎంపీ అవినాష్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, బద్వేలు నియోజకవర్గ బూత్ కన్వీనర్ సమన్వయక ర్త రమణారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ సాయిక్రిష్ణ, స్టేట్ డైరెక్టర్ కేశవరెడ్డి, చెవుల వెంకటేశ్వర్లు మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ నాగం సుబ్బారెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు పుత్తా శ్రీరాములుఅధికారప్రతినిధివెంకటేశ్వర్లు సుబ్బరాజాతో పాటు పలువురు వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## 19 బూత్ కన్వీనర్లతో సమావేశం :

బద్వేలు నియోజకవర్గ పరిధిలో ని బద్వేలు మున్సిపాలిటికి సంబంధించిన 19 బూత్ లకు కలిపి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన సమావేశంలో మేము సిద్ధం, మా బూత్ సిద్ధం , బూత్ కో ర్ కమిటి సభ్యుల యొక్క పాత్ర మరియు బాధ్యతల గురించి ఎమ్మెల్సీ డిసి.గోవిందరెడ్డి, ఎమ్మెల్యే సుధమ్మ, యువ నాయకులు ఆదిత్యరెడ్డి, సమన్వయకర్త రమణారెడ్డి లుమాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో ప్రతి నాయకుడు, కార్యకర్తలు కష్టపడి పనిచేసి భారీ మెజార్టీకి కృషిచేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేసిన ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజల దృష్టికి తీసుకెళ్లి గత ప్రభుత్వం పరిపాలన, ప్రస్తుత ప్రభుత్వ పాలన గురించి ప్రజలకు వివరించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసేలా కృషిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు సుందరరామిరెడ్డి, చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ నాగం సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఈ నెల 19 నుంచి 29వ తేది వరకు వైభవంగా

## ప్రసన్న వేంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవం

బద్వేలు అర్బన్ , మార్చి 17 ప్రభాతవార్త : బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మిపాళెంలో వెలసిన శ్రీ ప్రసన్నవేంకటేశ్వర స్వామి దేవాలయం వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 19వ తేది నుంచి 29వ తేది వరకు జరుగుతాయని దేవాదాయ శాఖ ఈ వో సి.శివయ్య, ట్రస్ట్‌బోర్డు ఛైర్మన్ మెంటా అశోక్‌కుమార్ తెలిపారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రసన్న వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవలలో ఈ నెల 19 వ తేది అంకురార్పణ, 20వ తేది ధ్వజారోహణం, రాత్రి శేషవాహనం, 21వ తేది పగలు ఉత్సవం, రాత్రి యాలివాహనం , 22వ తేది పగలు ఉత్సవం , సింహువానం, 23వ తేది పగలు ఉత్సవం, రాత్రికి హనుమంతవాహణం, 24 వతేది హంసవాహనం, మోహిణి ఉత్సవం, 25 పగలు ఉత్సవం రాత్రికి స్వామివారి కళ్యాణోత్సవం, 26వ తేది పగలు ప్రత్యేక ఉత్సవం, 27 తేది పగలు ఉత్సవం, రాత్రికి అశ్వ వాహనం, 28వ తేది తీర్థవాసి పగలు , వసంతోత్సవరం, రాత్రి ధ్వజారోహణం, వైవంగా పుష్పయాగం తదితర కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కావున పట్టణ పరిసర ప్రాంత ప్రజలు స్వామి వారిని దరి ంచుకోవాలన్నారు. ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల అసరవమైన ఏర్పాటు చేయనున్నట్లు ఈవో శివయ్య తెలిపారు.




# వచ్చేది జగన్ ప్రభుత్వమే..

**- టీడీపీ, జనసేన బీజేపీ కూటమిని ప్రజలు నమ్మరు**
**- వైకాపా గల్ఫ్, కువైట్ కన్వీనర్లు ఇలియాస్ బీహెచ్, ముమ్మడి బాలిరెడ్డి**

కడప కార్పొరేషన్, మార్చి 17, ప్రభాతవార్త: ముఖ్యమంత్రివై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారని, అర్హులైన వారికి సంక్షేమ ఫలాలు అందిస్తున్నారని వైకాపా గల్ఫ్ కువైట్ కన్వీనర్లు ఇలియాస్ బీహెచ్, ముమ్మడి బాలిరెడ్డిలు కొనియాడారు. రాష్ట్రంలో తిరిగి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. కువైట్‌లో ఫర్వానియాలో ఉన్న నౌషాద్ హోటల్‌లో వైసీపీ కువైట్ నూతన కమిటీ సభ్యులకు కండువాలు వేసి ఆహ్వానించారు. అనంతరంపరిచయకార్యక్రమం ఏర్పాటు చేశారు. పారీన్ల విధి విధానాలు 2024 సార్వత్రిక ఎన్నికల ప్రచారానికి కమిటీ సభ్యుల వివరాలు, సమాచారం విషయమై చర్చించారు. గల్ఫ్, కువైట్ కన్వీనర్లు ఇలియాస్ బీహెచ్, ముమ్మడి బాలిరెడ్డిలు మాట్లాడుతూ 2014లో టీడీపీ, జనసేన, బీజేపీ పొత్తు పెట్టుకున్న పరిస్థితులు వేరన్నారు. కానీ 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూడా టీడీపీ, జనసేన, బీజేపీ పొత్తు పెట్టుకున్నప్పటికీ గెలవలేరన్నారు. ఈ కార్యక్రమంలో గల్ఫ్ కోకన్వీనర్ గోవిందు నాగరాజు, గల్ఫ్ సలహాదారులు నాయని మహేష్‌రెడ్డి, గఫార్, అన్నాజీ రాజశేఖర్, నాగిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, గల్ఫ్ సలహాదారులు ఎంవీ నరసారెడ్డి, గల్ఫ్ కోర్ కమిటీ సభ్యులు గౌస్ బాషా, కువైట్ కోకన్వీనర్లు మన్నూరు చంద్రశేఖర్‌రెడ్డి, ఆకుమర్తి లాజరాస్, షేక్‌షా హుసేన్, గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు లక్ష్మీప్రసాద్, షేక్, రహమతుల్లా, బీఎన్ సింహా, బాలకృష్ణారెడ్డి, గోవిందు రాజు, అప్సర్ అలీ, ప్రభాకర్ యాదవ్, మహబూబ్ బాషా, చల్లా అమర్‌నాథ్‌రెడ్డి, సయ్యద్ ఇమ్రాన్, అబుతురాబ్, సయ్యద్ సలీం, పాటూరు వాసు, సుబ్బారావు, కల్లూరు వాసుదేవరెడ్డి, పోలి గంగిరెడ్డి పాల్గొన్నారు.



## జగన్ పాలనకు ఏకపక్ష తీర్పు ఇచ్చేందుకు ప్రజలు సిద్ధం

### ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



ప్రొద్దుటూరు, మార్చి 17, ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనకు రాబోయే ఎన్నికలలో ఏకపక్షంగా తీర్పు ఇచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని 21వ వార్డులో కౌన్సిలర్ కొవ్వూరు స్వాతి, వైసీపీ నాయకులు కొవ్వూరు రమేష్ రెడ్డి, కొవ్వూరు కృష్ణ చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే రాచమల్లుశివప్రసాద్ రెడ్డితో పాటు ఆయన సతీమణి రాచమల్లు రమాదేవి కుమారుడు రాచమల్లు రాఘవేంద్రారెడ్డిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లె లక్ష్మీదేవి నాగరాజు, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, శివాలయం చైర్మెన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి మరియు వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## పది పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**- ఎంఈవో కోదండ నాయుడు**

చిట్వేలి, మార్చి 17, ప్రభాతవార్త: సోమవారం ఉదయం నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని మండల విద్యాశాఖాధికారి కోదండ నాయుడు పేర్కొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 10 గంటల నుంచి ప్రారంభమయ్యే పరీక్షసమయానికి30నిమిషాలు ముందే విద్యార్థులు తమ హాల్‌టికెట్‌తో చేరుకోవాలన్నారు. చిట్వేలిలో 492 మంది, వెంకటరాజుపల్లిలో 200 మంది పదో తరగతి పరీక్షలు రాస్తున్నారని తెలిపారు.

## చిట్వేలి-కోడూరు రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కొరముట్ల

చిట్వేలి, మార్చి 17, ప్రభాతవార్త: రూ.35 కోట్ల నిధులతో చిట్వేలి – కోడూరు రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్న తీరును ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఆదివారం పరిశీలించారు. నేతివారిపల్లె గ్రామ సమీపంలో చేపట్టిన కల్వర్టుతో పాటు రోడ్డు పొడవునా 8 చోట్ల నిర్వహిస్తున్న కల్వర్టుల పనులను పరిశీలించిన తాను మాట్లాడుతూ ప్రధాన రహదారిలో వాహన రాకపోకలకు ఇబ్బంది లేకుండా నాణ్యతతో కూడిన కల్వర్టుల నిర్మాణం చేపట్టాలన్నారు. రానున్న ఎన్నికల్లోపే రోడ్డు పనులు పూర్తి చేసే విధంగా త్వరితగతిన పనులు నిర్వహించాలని నిర్మాణదారునికి, అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులురెడ్డి, ఏపీ టూరిజం డైరెక్టర్ సాయికిశోర్‌రెడ్డి, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

### ఎన్నికల నియమావళి అమలులో

# అధికారులదే కీలక పాత్ర

### రాజంపేటరిటర్నింగ్ అధికారి మోహన్ రావు

రాజంపేట అర్బన్ మార్చి 17, ప్రభాతవార్త

ఎన్నికల నియమావళి అధికారులే కీలక పాత్ర పోషించాలని రాజంపేట అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి మోహన్‌రావు పేర్కొన్నారు. ఆదివారం సబ్ కలెక్టర్ కార్యాలయ సభ భవన్ లో రాజంపేట నియోజవర్గ ముఖ్య ఎన్నికల అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలను పాటించడంలో ఎలాంటి ఆలోచన లేకుండా పక్కాగా పని చేయాలన్నారు. ఎన్నికల సమయంలో నిష్పక్షపాతంగా పనిచేసేందుకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా కృషి చేయాలి అన్నారు. సమస్యలు కొని తెచ్చుకోవద్దని సూచించారు. రాజకీయ పక్షాల ప్రచారానికి సంబంధించిన బ్యానర్లు, వాల్ పోస్టర్లు వెంటనే తొలగించాలని ఆదేశించారు. ప్రవేట్ స్థలాల్లో ఉన్న ప్రచా రానికి సంబంధించిన బ్యానర్లు ఇతర వాల్ పోస్టర్లను కూడా 72 గంటల్లోగా తొలగించాలని ఆదేశాలు ఉన్నాయని స్పష్టం చేశారు. ఎన్నికల నియమావళి అమలులో ఎలాంటి పాతానికి తావు లేకుండా పనిచేయాలన్నారు ఎందుకంటే టోల్ ఫ్రీ ద్వారా ప్రజలు ఎన్నికల నియమావళి పాటించని అధికారులపై ఫిర్యాదు చేసే అవకాశం ఉందని కూడా గుర్తు చేశారు. రాజకీయపక్షాల ప్రచారానికి ప్రభుత్వ అధికారులంతా దూరంగా ఉండాలని కోరారు. ఏ స్థాయి ఉద్యోగులైన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నట్లు తేలితే తప్పక చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రాజంపేట డిఎస్పి వీఎంకే చైతన్య మాట్లాడుతూ సమన్వయంతో పని చేస్తే ఎన్నికల్లో తప్పనిసరిగా విజయవంతం అవుతామని పేర్కొన్నారు. పోలీసులు అధికారులంతా నియోజకవర్గంలో అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఇప్పటి నుంచే గ్రామాల్లో శాంతిభద్రలపై దృష్టి సారించాలని సూచించారు. ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందించాలని కోరారు. రిటర్నింగ్ అధికారి, డిఎస్పీలు రాజంపేట ఆర్టీసీ బస్టాండ్, పాత బస్టాండ్, ఎంపీడీవో కార్యాలయంలో వాల్ పోస్టర్లు, బ్యానర్లు తొలగించే విషయమై స్వయంగా పరిశీలించారు. వీరి వెంట రాజంపేట తాసిల్దార్ ఇన్బు నాదన్, మున్సిపల్ కమిషనర్ రాంబాబు ఉన్నారు.

## ఎన్నికల కోడ్ అమలె ఫ్లెక్సీలు తొలగింపు



ముద్దనూరు, మార్చి 17, ప్రభాతవార్త: ముద్దనూరు మండలంలోని 19పంచాయతీలలో ఎన్నికల కోడ్ సందర్భంగా ఆదివారం నాడు కడప జిల్లా కలెక్టర్ విజయరామరాజు ఆదేశాల మేరకు ఎండీఓ చంద్రమౌళి ముద్దనూరు మరియుమండలంలోని అన్ని పంచాయతీలలో సెక్రటరీలకు ఆదేశించారు. అందులో భాగంగా ముద్దనూరు నాలుగు రోడ్ల కూడలి నందు ఎండిఓ చంద్రమౌళి మరియు ఈఓపీఆర్డి వీరభద్రుడు, ముద్దనూరు మేజర్ పంచాయతీ సిబ్బందితోరాజకీయ నాయకుల ఫ్లెక్సీలను తొలగించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ మరియు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళిని పాటించాలి



దువ్వూరు, మార్చి 17, ప్రభాతవార్త: సార్వత్రిక ఎన్నికలకు గాను నోటిఫికేషన్ రావడంతో ఎన్నికల నియమావళిని వివిధ రాజకీయ పార్టీలు ఖచ్చితంగా పాటించాలని ఎంపీడీఓ సుగుణ శ్రీ అన్నారు. ఎన్నికలలో భాగంగా ఎన్నికల నియమావళిపర్యవేక్షించేందుకు ఎంపీడీఓ ఆధ్వర్యంలోఒక బృందాన్ని ఏర్పాటుచేశారు. ఎన్నికల నియమావళి ఖచ్చితంగా పాటించేందుకు చర్యలుతీసుకుంటున్నామన్నారు. ఎవ్వరైన ప్రభుత్వ సిబ్బంది వివిధ రాజకీయ నాయకుల మీటింగ్‌లో కానీ, ప్రచారంలో కాని పాల్గొంటే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల ప్రచారానికి ప్రభుత్వ సిబ్బంది దూరంగా ఉండాలని పేర్కొన్నారు.


**CHANGE OF NAME**

Syad Shakder Valli (old Name) S/O Syed Akbar Valli D/No-2/246, Jandamanu, Sri Kodandarama Swamy Temple, Darjipalle Road, Vontimitta (m) Y.S.R.,Kadapa. A,P,. Syed Shakder Ali (New Name) from this date of my name Syed Shakder Ali

**పాస్ పోర్ట్ పోయింది**

కోనేటి శివ ప్రసాద్ తండ్రి
కె నర సింహులు అడ్రస్ 2/94
కుంపానిపురం నూకినేనిపల్లి నందలూరు
అన్నమయ్య జిల్లా నందలూరు బస్టాండ్
నుండి కుంపానిపురం ప్రయాణిస్తుండగా
నా పాస్ పోర్ట్ పోయింది
పాస్ పోర్ట్ నెంబర్ s4744878
దొరికిన వారిపై అడ్రస్ కు తెలుపగలరు

**పాస్ పోర్ట్ పోయింది**

నంద్యాల రమేష్, తండ్రి రామచంద్ర,
అడ్రస్ 4/25 తోటి హరిజనవాడ
పెద్దినేని కాల్వ టీ సుండుపల్లి (మం)
అన్నమయ్య జిల్లా, ఏ.పీ. పెద్దినేని కాల్వ
నుండి టీ సుండుపల్లికి బస్సు
ప్రయాణిస్తుండగా నా పాస్ పోర్ట్
పోయింది పాస్ పోర్ట్ నెంబర్
p3055923 దొరికిన వారిపై
అడ్రస్ కు తెలుపగలరు


## రక్తదానం చేసి ప్రాణాలు కాపాడండి

**శ్రీ వెంకటలక్ష్మి ట్రస్ట్ ఆధ్వర్యంలో ముగ్గురికి రక్తదానం**

ఖాజీపేట, మార్చి 17, ప్రభాతవార్త: దేవుడు ఏర్పరిచిన ప్రాణం విలువైనది, ప్రాణాన్ని కాపాడుకునే బాధ్యత మనదేనని శ్రీ వెంకటలక్ష్మి ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కూన ఈశ్వర్ రెడ్డి అన్నారు. ఆపదని అడిగిన వెంటనే ఆదివారంశ్రీ వెంకటలక్ష్మి ట్రస్ట్ ఆధ్వర్యంలో రిమ్స్ నందు ముగ్గురికి రక్తదానం ఏర్పాటుచేసిన ట్రస్ట్ చైర్మెన్ కూన ఈశ్వర్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు జన్మించడం ఎంతోమంది ప్రాణాలు కోల్పోవడం కూడ చెప్పలేనంతమంది కానీ జననం మరణం మధ్యలో మనం ఏం చేశాం, ఒకరికైన సహాయపడ్డామా అంటే నేను గర్వకంగా చెప్పుకుంటాను సహాయపడుతున్నానని అదే మన సేవా దృక్పధం అని అన్నారు.

## మండలంలో 443మందిపై బైండోవర్ కేసులు

దువ్వూరు, మార్చి 17, ప్రభాతవార్త: మండల పరిధిలోని 23గ్రామ పంచాయతీల్లో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలపై ఇప్పటివరకు 443మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. ఎన్నికల నియమావళినిఖచ్చితంగా పాటించేందుకుమండలప్రజలుపోలీసులకు సహకరించాలని తెలిపారు.

## కేజీబీవీలను ప్రభుత్వ పరిధిలోకి తీసుకురావాలి

### ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి

ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 17, ప్రభాతవార్త: ప్రాజెక్టు పరిధిలో ఉన్న కేజీబీవీ పాఠశాలలను ప్రభుత్వ పరిధిలోనికి తీసుకురావాలని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డిఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రానికి నూతనంగా 90కేజీబీవి పాఠశాలలు మంజూరయ్యాయని, అయితే వీటి నిర్వహణ బాధ్యతను ప్రభుత్వ పరిధిలోకి తీసుకువచ్చి కేజీబీవి సిబ్బందిని కూడ ప్రభుత్వ ఉద్యోగులుగాపరిగణించాలని ఆయన కోరారు. కేజీబీవి వ్యవస్థ ప్రారంభమైనప్పటి నుండి వేలాది ఉపాధ్యాయులు ఇందులో విధులు నిర్వహిస్తున్నారని, అయితే వీరికి ఇతర శాఖల ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా సౌకర్యాలు కల్పించడంలేదన్నారు. ఇటీవల మోడల్ పాఠశాలల ఉపాధ్యాయులను ప్రభుత్వ సర్వీసులోనికి పరిగణించి సర్వీసు నిబంధనలు అమలు చేసిన విధంగా కేజీబీవీ సిబ్బందికి కూడ సర్వీసు నిబంధనలు అమలు చేసి ప్రభుత్వ పరిధిలోనికితీసుకురావాల్సిందిగా ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల తరువాత అధికారంలోకి వచ్చే నూతన ప్రభుత్వం ఈ కేజీబీవి సిబ్బంది సమస్యను పరిష్కరించి ప్రభుత్వ పరిధిలోకి తీసుకురావాల్సిందిగా ఆయన కోరారు.

## లక్ష్య కార్డియాక్ సెంటర్లో ఉచిత వైద్య శిబిరం

ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 17, ప్రభాతవార్త: ప్రతి నెల మూడవ ఆదివారం నాడు ప్రొద్దుటూరు పట్టణంలో ఉన్న లక్ష్య కార్డియాక్ మరియు కంటి ఆసుపత్రి నందు పేద ప్రజల కోసం ఉచిత కంటి మరియు గుండె జబ్బులవైద్య శిబిరం నిర్వహించామని డాక్టర్ పాతకోట శ్రీనాథ్ రెడ్డి, డాక్టర్ హరితలు తెలిపారు. ఇందులో భాగంగా డాక్టర్ పాతకోట శ్రీనాథ్ రెడ్డి 38మంది రోగులనుఉచితంగా పరీక్షించి వీరిలో 16మందికి ఉచితంగా ఇసీజీ, 8మందికి ఉచితంగా గుండె స్కానింగ్ చేసి రోగులకు తగు చికిత్స, సూచనలను అందించారు. డాక్టర్ హరితా 32మంది రోగులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, వారికి తగు చికిత్స, సూచనలు అందించారు.

# నేటి నుంచి పదవ తరగతి పరీక్షలు

**రెండు జిల్లాల్లో పక్కాగా ఏర్పాట్లు 53,480**
**విద్యార్థులకు 282 పరీక్షా కేంద్రాలు14 సిట్టింగ్ స్క్వాడ్లు**

రాజంపేట అర్బన్ మార్చి 17 ప్రభాతవార్త

నేటి నుంచి జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు కడప అన్నమయ్య జిల్లాల్లో అధికార యంత్రాంగం పక్కాగా ఏర్పాట్లు చేసింది. ఈనెల 11న కడప అన్నమయ్య జిల్లాల కలెక్టర్లు పరీక్షలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అన్నమయ్య జిల్లా విద్యాధికారి శివ ప్రకాష్ రెడ్డి, కడప డీఈవో అనురాధలు ఆదివారం పరీక్షలపై సమీక్షించారు. అన్నమయ్య జిల్లాలో 25,522 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. 129 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. అలాగే కడప జిల్లాలో27,858 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. 153 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. లో పరీక్షలలో మాస్ కాపీయింగ్ నివారించేందుకు 14 సిట్టింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నారు. ఇప్పటికే పరీక్ష కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లను డిఇవోలు సంబంధిత డిపార్ట్మెంటల్‌చీఫ్‌లతో చర్చించారు. విద్యార్థులకు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

## లౌకికత్వానికి ప్రతిరూపాలే దూదేకుల కులస్థులు

**ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి**



ప్రొద్దుటూరు, మార్చి 17, ప్రభాతవార్త: భారతదేశంలో భిన్నత్వంలో ఏకత్వం లాగే లౌకికత్వానికి ప్రతి రూపాలే దూదేకుల కులస్థులని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఆదివారం స్థానిక కొర్రపాడు రోడ్డులోని పాలిటెక్నిక్ కళాశాల ఎదురుగా ఉన్న మైదానంలో ప్రొద్దుటూరు నియోజకవర్గ నూర్ బాషా దూదేకుల ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లె లక్ష్మీదేవి నాగరాజు, వైస్ చైర్మెన్ ఆయిల్ మిల్ ఖాజా, కోటవీధి రమేష్, పులివెందుల మహమ్మద్ రఫీ, సుభాన్ బి, నిర్వాహకులు కల్లూరు మహమ్మద్ రఫి, వాటర్‌ప్లాంట్ సుభాన్, మేస్త్రి సుబ్బరాయుడు, ఫక్రుద్దీన్, జూటూరు దస్తగిరి, దూదేకులదస్తగిరి, పగిడాల కిరణ్ జిల్లాలోని నూర్‌బాషా దూదేకుల సంఘం నాయకులు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన సంబరాలు



కడప కార్పొరేషన్, మార్చి 17, ప్రభాతవార్త: వరుసగా 3వ సారి వైసీపీ అభ్యర్థి ఎస్.బి.అంజాద్ బాషాను ప్రకటించడంపై వైసీపీ దళిత నాయకులు పల్లెకొండు సంపత్, చైతల్యులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. వైసీపీ దళిత నాయకులు పల్లెకొండు సంపత్, చైతల్యల ఆధ్వర్యంలో ఆదివారం కడపలో టపాసులు పేల్చారు. అనంతరం స్వీట్స్ పంచి పెట్టారు. మాసాపేట సున్నపురాళ్లమిట్ట, గాజులవీధిలోని మహిళలు, కార్యకర్తలు కలిసి వారు ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషాను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కష్టపడతామని జగనన్న సంక్షేమ అభివృద్ధి పథకాలతో అత్యధిక మెజార్టీతో అంజాద్‌బాషా గెలుపొందుతారని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు నరపరెడ్డి సుబ్బారెడ్డి, ఎస్టీ సెల్ వేణుగోపాల్ నాయక్ పాల్గొన్నారు.

## ప్రస్తుత సమాజానికి అద్దం మౌమితా ఆలం కవిత్వం

ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 17, ప్రభాతవార్త: నేడు దేశంలో ప్రపంచంలో జరుగుతున్న అనేక రాజకీయ, సామాజిక పరిణామాలను మౌమితా ఆలం కవిత్వం అద్దం పడుతుందని కవి మహమూద్ కొనియాడారు. మౌమితాఆలం ఆంగ్లంలో కవిత్వం రాస్తున్న పశ్చిమబెంగాల్‌కు చెందిన కవయిత్రి. కాగా ఆమె ఆంగ్లంలో రాసిన కొన్ని కవితలని విరసం సభ్యుడు, కవి ఉదయమిత్ర తెలుగులోకి అనువదించి "రాయగూడని పద్యం" పేరుతో ఒక పుస్తక రూపంలో తీసుకొచ్చారు. మిత్ర జ్యోతి సాహిత సంస్థ, జనవిజ్ఞా వేదిక సంయుక్తంగా పరిచయ సభను నిర్వహించారు. ఈ సభకు జనవిజ్ఞాన దేవిక రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్ అధ్యక్షులుగా వ్యవహరించారు. ఈ కాలాన్ని ప్రతిబింబించే రచయిత్రి అని, నియంతృత్వానికి, ఆధిపత్య భావజాలానికి వ్యతిరేకంగా పీడిత ప్రజల పక్షాల బలమైన గొంతుక అన్నారు. ఈ సభకు సాహిత్యాభిమానులతో పాటు జెవివి జిల్లా అధ్యక్షుడుపోలంక శ్రీరాములు, చైతన్య మహిళా సంఘం సభ్యురాలు, పద్మ, అక్షత, మహిత, చంద్రశేఖర్ రావు, ప్రకాష్, అల్లాబకాష్ తదితరులు పాల్గొన్నారు.




**పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరగాలి**

**- జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్**

కడప ఎడ్యుకేషన్, మార్చి 17, ప్రభాతవార్త: జిల్లాలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో సజావుగా జరగాలని జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్ అన్నారు. ఆదివారం స్థానిక జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో జిల్లా ఎస్ఎస్‌సీ పరీక్షల పర్యవేక్షణాధికారితో కలిసి రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్ 10వ తరగతి పబ్లిక్ పరీక్షలపై పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు.







## వైసిపిని బంగాళాఖాతంలో కలపండి

### - వైసిపి నుంచి టిడిపిలోకి భారీగా వలసలు

### - మండపల్లి రాంప్రసాద్‌రెడ్డి



రాయచోటిటౌన్, మార్చి 17, ప్రభాత వార్త : రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలపాలని రాయచోటి నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఓటర్లకు పిలుపు నిచ్చారు రాయచోటి మున్సిపాలిటి పరిధిలోని 9వ వార్డు అలిమాబాద్ వీధిలో ఆదివారం తెలుగు యువత పట్టణ అధ్యక్షుడు జాబీర్ బాష ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశ సభకు ముఖ్య అతిథిగా హాజరై టిడిపి, జనసేన, ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో అలిమాబాద్ వీధికి చెందిన 200 కుటుంబాలు వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్‌సిపి పాలనలో కేవలం భూ దందాలు, ఇసుక మాఫియా తప్ప అభివృద్ధి లేదని, మనకు రామరాజ్యం రావాలంటే, మహిళలకు రక్షణ ఉండాలన్నా, యువతకు ఉద్యోగాలు రావాలన్నా, రైతులకు రక్షణ కావాలన్నా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని, చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్‌బాష, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ లయన్ అన్వర్‌బాష, ప్రముఖ పారిశ్రామిక వేత్త మడితాటటి శ్రీనివాసులురెడ్డి, జాఫర్ అలి, జబీర్, ఖదీర్, మస్తాన్, మాజీ కౌన్సిలర్లు అతావుల్లా, సంజీవరెడ్డి, మైనుద్దీన్, ఖాదర్‌బాషా, షేక్. సయ్యద్, భాను, మసూద్, మహేష్, ఆరీఫ్, ఫైరోజ్, సాధక్, జూబీర్, చాంద్‌బాషా, షేక్. ఆషియా శాహిన, తదితరులు పాల్గొన్నారు.

## 13వ వార్డులో వైసీపీని వీడి

# టీడీపీ లో చేరిన 50 ముస్లిం మైనార్టీ కుటుంబాలు

పార్టీలో చేరిన వారందరికీ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన మండిపల్లి

రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు ఆలీమాబాద్ వీధి లో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశ సభకు ముఖ్య అతిథిగా హాజరైన టీడీపీ, జనసేన,ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఆలిమాబాద్ వీధికి చెందిన 50 కుటుంబాలు వైసీపీ వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్సీపీ పాలనలో కేవలం భూ దందాలు,ఇసుక మాఫియా తప్ప అభివృద్ధి లేదుమనకు రామరాజ్యం రావాలి అంటే, మహిళలకు రక్షణ కావాలంటే,యువతకు ఉద్యోగాలు రావాలంటే, రైతులకు రక్షణ కావాలాంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలి...చంద్రబాబు గారు ముఖ్యమంత్రి కావాలి అన్నారు. గత 20 సంవత్సరాల నుండి పార్టీలకు అతీతంగా ఇక్కడ ప్రజలకు సేవ చేస్తూనే వస్తున్నాను.

## దళితుల అభివృద్ధికి నోచుకోని బద్వేల్ రిజర్వుడు స్థానాన్ని రద్దు చేయాలి

– పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి రాష్ట్ర ప్రతినిధి పిచ్చయ్య

బద్వేల్ అర్బన్ మార్చి 18 ప్రభాత వార్త : బద్వేల్ నియోజకవర్గానికి దళితులకు ఉపయోగపడని రిజర్వేషన్ మాకు వద్దు అని పూలే అంబెద్కర్ రాజ్యాధికారి సమితి రాష్ట్ర ప్రతినిధి ముండ్లపాటి పిచ్చయ్య అన్నారు. దళితుల అభ్యున్నతి కోసం 2008లో డి లిమిటేషన్ లో భాగంగా తిరుపతిలో జరిగిన సమావేశంలో అప్పటి డి లిమిటేషన్ చైర్మన్ కులదీప్ సింగ్ తో దళిత సంఘాల తరపున పోరాడి సాధించుకున్న ఎస్సీ రిజర్వుడ్ వల్ల బద్వేల్ నియోజకవర్గంలో దళితుల అభివృద్ధి జరగ లేదు అనేది నగ్న సత్యం అన్నారు. రాబోయే ఎన్నికల్లో దళితులంతా ఆలోచించి అంబేద్కర్ ఇచ్చినటువంటి వజ్రాయుధం లాంటి ఓటు హక్కు ను నద్వినియోగం చేనుకోవాలని ఆయన దళిత ప్రజలకు పిలుపునిచ్చారు.












